అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక అనుబంధం

ఉమ్మడి వరంగల్ జిల్లా

గురువారం 05 సెప్టెంబర్ 2024

తాగు నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



తాగు నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధానకార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో భారీవర్షాల నేపథ్యంలో శుద్ధ తాగునీటి సరఫరా, పైపులైన్ల లీకేజీల అరికట్టడం, రహదారులపై గుం తల, వీధి దీపాలు, వాహనాల మరమ్మతులపై మేయర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యం లో నీటి సరఫరా పైప్‌లైన్ లో లీకేజీ లు ఏర్పడి తాగు నీరు కలుషితమయ్యే అవకాశం ఉంటుందని, ముందస్తుగా ఆయా అంశాలపై దృష్టి సారించి లీకేజీ లు అరికట్టి నివారించాలని, ప్రధాన రహదారులతో పాటు గల్లిలలో ఉండే గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన వాహనాలు మరమ్మత్తుల నిమిత్తం షెడ్డు కు వచ్చే క్రమంలో జాప్యం వహించకుండా వెంటనే మరమ్మ తులు పూర్తి అయ్యేలా చూడాలని ఇందుకోసం ప్రత్యేకంగా వాహనాల మానిటరింగ్ సిస్టం ఏర్పా టు చేసి మరమత్తుల్లో జాప్యాన్ని నివారించాలన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్న వీధి దీపాలకు వెంటనే మరమత్తులు చేపట్టి వెలి గేలా చూడాలని, వీధి దీపాలు లేని ప్రాంతాల్లో ఏర్పాటు కు గల అవకాశాలను పరిశీలించాలని మేయర్ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, ఈఈ మహేందర్, డిఈ శివానంద్, ఏఈలు సంతోష్, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ సర్టిఫికెట్స్ తయారు చేసే ముఠా అరెస్ట్

ఎనిమిది మంది నేరస్తులపై కేసు నమోదు

వివరాలు వెల్లడించిన ఏసీపీ నందిరాంనాయక్

నవతెలంగాణ-వరంగల్



నకిలీ సర్టిఫికెట్స్ తయారు చేయడంలో భాగస్వాములైన ఎనిమిది మంది నేరస్తులను బుధ వారం అరెస్ట్ చేసామని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ అన్నారు. వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో ఇన్స్‌పెక్టర్ టి.గోపి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ నందిరాంనాయక్ మాట్లాడుతూ ఈనెల 29న వడ్డీ వ్యాపార లైసెన్స్ రెన్యూవల్ గురించి ఆశ్రయించగా గత సర్టిఫికెట్లను పరిశీలించిన ఎమ్మార్వో అవి నకిలీవిగా గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా ఎమ్మార్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు. విచారణలో భాగంగా నేరస్తుడైన పస్తం సతీష్, జూలూరి చక్రపాణి, దేశయిపేట వరంగల్‌కు చెందిన వ్యక్తి ఇంటి వద్ద ఉన్నాడనే సమాచారం మేరకు అక్కడికి వెళ్లి పస్తం సతీష్‌ను పట్టుకొని విచారించగా సదరు పస్తం సతీష్ గత కొంతకాలంగా వడ్డీ వ్యాపారం చేస్తూ తన వడ్డీ వ్యాపారానికి సంబంధించిన లైసెన్స్ రెన్యూవల్ గురించి జూలూరు చక్రపాణిని ఆశ్రయించగా అతను తహసీల్దార్‌తో సంబంధం లేకుం డా సర్టిఫికెట్ ఇప్పిస్తానని తనకు తెలిసిన వరంగల్ కొత్తవాడకు చెందిన గోవిందు సతీష్ కుమార్ వద్ద కు తీసుకొని వెళ్లాడు. ఈ విధంగా గోవిందు సతీష్ కుమార్ దగ్గరికి గత కొన్ని ఏళ్లుగా జూలూరు చక్రపాణి, మాన్యం సిద్దయ్యలు కలిసి ఎవరి నైనా తన దగ్గరికి తీసుకొని వస్తే నకిలీ సర్టిఫికెట్స్ కావాలని అంటే తయారు చేసి ఇస్తున్నాడని తెలిపారు. గతంలో గోవిందు సతీష్ మండిబజార్‌కు చెందిన ఖజా మహమ్మద్ అజారుద్దీన్ అనే వ్యక్తికి, కాజీపేటకు చెందిన సయ్యద్ సాబీర్ అనే వ్యక్తికి మాకుల దామోదర్ అనే వ్యక్తికి ఎమ్మార్వో సంతకాలను పోర్జరి చేసిన ఫ్యామిలీ సర్టిఫికెట్‌ను ఇచ్చినాడని తెలిపారు. ఏనుమాములకు చెందిన కాసెట్టి కమలాకర్ అనే వ్యక్తికి ఎనుమాముల వద్ద గల సిరంగి రమేష్‌కు ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పట్టా పోవడంతో దానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాను ఫోర్జర్ చేసి తయారు చేయించి ఇచ్చి నాడని, ఇంకా కొంతమంది గుర్తుతెలియని వ్యక్తుల కు కూడా గత కొన్నేండ్లుగా గోవిందు సతీష్‌కుమార్ ఫోర్జరీ చేసిన సర్టిఫికెట్లను ఎక్కువ డబ్బు లకు అమ్ముకుంటున్నాడు. ఈ క్రమంలో ఎమ్మార్వో వరంగల్ పస్తం సతీష్‌పై కేసు నమోదు చేయగా గోవిందు సతీష్ కుమార్ దగ్గర సర్టిఫికెట్ పొందిన పైవారందరూ కలిసి కేసు విషయమై మాట్లాడుకొనుటకు గోవింద్ సతీష్‌కుమార్ ఇంటి వద్దకు రాగ పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి కాజీపేట తహసీల్దార్ పేరు మీద ఉన్న రబ్బర్ స్టాంప్ ముద్ర, హనుమకొండ జిల్లా అనే రబ్బర్ స్టాంపు ముద్ర, వరంగల్ ఎంఆర్ఓ కు సంబంధించిన రబ్బర్ స్టాంప్ ముద్ర, తహసీల్దార్ ఆఫీస్ కు సంబంధించిన రౌండ్ సీల్ లను స్వాధీనం చేసుకున్నమని తెలిపారు. విచారణలో సదరు గోవింద్ సతీష్ ఇట్టి ఫోర్జరీ డాక్యుమెంట్లను తయారు చేయడానికి టైలర్ స్ట్రీట్ కు చెందిన సముద్రాల కిరణ్ కుమార్ అనే వ్యక్తి దగ్గర గత 15, 16 ఏండ్ల క్రితం రబ్బర్ స్టాంపులు తయారు చేయించి వాటిని ఉపయోగించి ఫోర్జరీ డాక్యు మెంట్లను తయారు చేస్తున్నా డు. ఆతరువాత నకిలీ రబ్బర్ స్టాంపులు తయారు చేసి గోవింద్ సతీష్‌కుమార్‌కు ఇచ్చిన సముద్రాల కిరణ్ కుమార్ అనే వ్యక్తిని కూడా అరెస్టు చేసామని తెలిపారు. మొత్తం ఇట్టి నేరం చేయడంలో భాగస్వాములైన ఎనిమిది మంది నేరస్తులైన పస్తం సతీష్, జూలూరి చక్రపాణి, గోవిందు సతీష్, మహమ్మద్ అజారుద్దీన్, సయ్యద్ సాబీర్, మాకుల దామోదర్, కాసెట్టి కమలాకర్, సముద్రాల కిరణ్ కుమార్ లను అరెస్టు చేసామని తెలిపారు. ఇంకా ఈ కేసు పై ఇంకా విచారణ చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపు తప్పిన హెచ్‌పీ గ్యాస్ లోడ్ లారీ

నిద్రమత్తులో డ్రైవర్..తప్పిన పెను ప్రమాదం..

ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు

నవతెలంగాణ-ఖానాపురం



డ్రైవర్ నిద్ర మత్తులో వాహనాన్ని నడపడంతో వాహనం అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొట్టడంతో పాటు పక్కనే ఉన్న ఇళ్లమీదకి దూసుకెళ్లి బోల్తా పడిన ఘటన మండల కేంద్రంలోని జాతీయ రహదారి 365 పై చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వరంగల్ నుంచి హెచ్‌పీ గ్యాస్ లోడ్ తో వస్తున్న లారీ సుమారు ఉదయం 7 గంటల సమయాన మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై డ్రైవర్ నిర్లక్ష్య వైఖరితో, నిద్రావస్థలో ఉండి నడపడంతో లారీ అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొట్టడంతో పాటు పక్కన ఉన్న ఇండ్ల మీదికి దూసుకెళ్లి రోడ్డుపై బోల్తా పడింది. లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్ ని స్థానికులు గమనించి బయటకు తీయడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అనంతరం 108కి సమాచారం అందించి చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఒక్కసారిగా లారీ ఇండ్ల పైకి దూసుకు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. లారీలో ఉన్న గ్యాస్ బండలు రహదారిపై పడిపోయాయి. గ్యాస్ లీక్ అయి ఉంటే పెను అగ్ని ప్రమాదం వాటిల్లేదని స్థానికులు తెలిపారు. వేరే లారీని ఏర్పాటు చేసి గ్యాస్ బండలను లోడ్ చేసి అక్కడనుండి తరలించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్రేన్ సహకారంతో వాహనాన్ని తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ - పర్వతగిరి



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, పత్తి పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. పర్వతగిరి మండలంలోని పెద్ద తండా, ధూప తండా గ్రామాలలో భారీ వర్షాలకు పెద్దఎత్తున మొక్కజొన్న పత్తి పంటలు దెబ్బతిన్నాయన్నారు. పెద్ద తండా, ధూప తండా గ్రామాల పరిధిలో వర్షం ధాటికి మొక్కజొన్న చేలు నేలకొరిగాయి. పెద్దతండాకు చెందిన భూక్య మోహన్, లాక్య రాజు, లక్ష్మణ్, రవి, బాలు, లూనావత్ నర్సింహ, దయాకర్ యాకూబ్, రవి, యాకూబ్, రవిలకు సంబంధించిన మొక్కజొన్న 40 ఎకరాలు, పత్తి 50 ఎకరాలలో పంట మొత్తం తుడుచుపెట్టుకొని పోయింది. పెట్టుబడి కోసం పెద్ద మొత్తం లో అప్పులు చేసి వ్యవసాయం చేస్తే భారీ వర్షాలకు పంట మొత్తం తుడుచుపెట్టుకొని పోయిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

మండలంలోని అన్ని గ్రామాల్లో హెల్త్ క్యాంపు లు నిర్వహించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వెంకటాపురం



మండలంలోని 18 పంచాయతీల్లో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. బుధవార మండల కేంద్రంలో సీపీఐ(ఎం)పార్టీ కార్యాలయంలో వంకా రాములు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈకార్యక్ర మంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల. వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురవడంతో మండల వ్యాప్తంగా రైతులకు పంట నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విషజ్వరాలు సంభవించినందున అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వ అధికారులు సర్వేలు నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు తయారు చేసి పంపాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు, సాంబశివ, గ్యానం. వాసు, మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, ఆదినారాయణ, చారి, నాగేశ్వరరావు, సత్యం, మాణిక్యం, పోశాలు, ఇర్ప శ్రీను, రాము, ప్రసాద్, విజయ్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

కోనారెడ్డి చెరువు దుస్థితి..!









తూతూ మంత్రంగా పనులు

నాసిరకపు పనులతో పొంచి వున్న ప్రమాదం

రెండేళ్లయినా పూర్తికాని వైనం..

అధికారుల ప్రేక్షకపాత్ర

రైతుల్లో ఆందోళన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని కాకతీయరాజులు నిర్మించిన గొలుసుకట్టు చెరువుల్లో కీలకమైన కోనారెడ్డి చెరువుకు గండిపడి నాలుగేళ్లు గడిచినా, నేటికీ శాశ్వత మరమ్మతు పనులు పూర్తి చేయకపోవడం గమనార్హం. మిషన్ కాకతీయ పనులు అసంపూర్తిగానే చేయగా, శాశ్వత మరమ్మత్తుల కింద చేపట్టిన పనులు రెండేళ్లు పూర్తయినా నేటికీ పూర్తి చేయకపోవడంతో ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'నవతెలంగాణ' ఈ చెరువు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈచెరువు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 0.20 టీఎంసిలు. అధికారికంగా 1,700 ఎకరాలు, అనధికారికంగా 2 వేల ఎకరాలకుపైగా ఈచెరువు కింద సాగవుతున్నా మరమ్మత్తులు మాత్రం పూర్తి కావడం లేదు. ఎగువనున్న జఫర్‌గఢ్ మండలం దివిటిపల్లి, దమ్మన్నపేట పరిసర ప్రాంతాల్లోని చెరువులు నిండితే ఆ వరద కోనారెడ్డి చెరువులో పడుతుంది. జఫర్‌గఢ్ నుండి కోనాచలం ఫీడర్ ఛానల్ నుండి సైతం నీరు ఈ చెరువుకు చేరుతుంది. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ 4వ దశలో భాగంగా రూ.2 కోట్లకుపైగా నిధులు కేటాయించినా, పూరిస్థాయి పనులను చేయలేదు. మళ్లీ శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.13.62 కోట్లు కేటాయించినా, నేటికీ పనులు పూర్తి కాకపోవడం విమర్శలకు తావిచ్చింది. కోనారెడ్డి చెరువుకు 2020 ఆగస్టులో భారీ వర్షాలతో వరద ఉధృతి పతాకస్థాయికి చేరుకొని చెరువుకు గండిపడింది. చెరువులోని నీరంతా వృధా అయింది. ఈ గండితో దిగువనున్న పొలాల్లో భారీ ఇసుకమేటలు వేయగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. నాటి నుండి నేటి వరకు రైతులకు ఇందుకుగాను నష్టపరిహారం సైతం చెల్లించలేదు.

కాపాడని కట్ట మైసమ్మ..

2020 ఆగస్టులో తొలిసారి కోనారెడ్డి చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (24 అడుగులు) నిండుగా వుండడంతో నాటి ఎమ్మెల్యే అరూరి రమేష్ చెరువును సందర్శించి కట్టమైసమ్మ తల్లికి పూజలు చేసి 'ఎవరూ ఆందోళన పడొద్దని' కట్టమైసమ్మ మనల్ని కాపాడుతుందని ప్రకటించారు. ఈ ప్రకటన చేసిన కొన్నాళ్లకే కోనారెడ్డి చెరువుకు భారీ గండి పడింది. కట్టమైసమ్మ తల్లి కట్టను కాపాడకపోవడంతో రైతులు తమ పొలాల్లో భారీ ఇసుక మేటలు వేయడంతో తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి వుంది.

శాశ్వత మరమ్మత్తులు పూర్తయ్యేదెన్నడో..?

కోనారెడ్డి చెరువు శాశ్వత మరమ్మత్తులకుగాను 2022, మేలో నాటి మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. రూ.13.62 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఈ పనులను హర్ష కన్‌స్ట్రక్షన్స్ సంస్థ చేజిక్కించుకుంది. 2022 జూలైలో అగ్రిమెంట్ చేయగా, ఏడాదిలోపు పనులను పూర్తి చేయాల్సి వుంది. 2023 జూలైలో పనులు పూర్తి చేయాల్సి వుండగా, 2024 సెప్టెంబర్ నాటికి సైతం పనులు పూర్తి కాకపోవడం గమనార్హం. ప్రతిఏటా పనులను పూర్తి చేయకుండానే గడువును పెంచుకుంటూ పోతున్నారు. ఎలాంటి కారణాలు లేకుండానే గడువు పెంచుతూ ఉన్నతాధికారులు అనుమతులివ్వడం సర్వసాధరణమైంది. దీని వెనుక భారీ అవినీతి జరుగుతుందన్న విమర్శలున్నాయి. ఏడాదిలో పనులు పూర్తి కాకపోవడంతో మళ్లీ మరో ఏడాది గడువు కోరారు. ఆ గడువు ప్రకారం 2024 జూలైలో పనులు పూర్తి కావాల్సి వుండగా, సెప్టెంబర్ మాసానికి చేరుకున్న పనులు కాకపోవడంలోని ఆంతర్యం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పెండింగ్‌లోనే కీలకపనులు..!

శాశ్వత మరమ్మత్తుల కింద ఈ చెరువుకు వున్న మూడు తూముల్లో రెండు తూములకు రివెట్‌మెంట్ చేయాల్సి వుంది. మూడో తూము కొట్టుకుపోయిన విషయం విధితమే. ఈ పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నా ఆ తూములను పరిశీలిస్తే రివెట్‌మెంట్ పనులు అసంపూర్తిగా, నాసిరకంగా వున్నాయి. మత్తడి వద్ద 20-30 మీటర్ల మేరకు కాంక్రీట్ పనులు చేయాల్సి వుండగా, ఆ పనులు సైతం పూర్తి కాలేదు. ఫీడర్ ఛానల్ బండ్‌కు ప్రొటెక్షన్ వాల్ నిర్మించాల్సి వుండగా, ఈ పనులు సైతం పూర్తి కాలేదు.

పూర్తయిన పనులు

కోనారెడ్డి చెరువుకు గండి పడ్డ ప్రాంతంలో మరమ్మత్తులు చేశారు. రివెట్‌మెంట్ పలు ప్రాంతాల్లో చేసినా అత్యంత నాసిరకంగా వున్నాయి. 1.8 కిలోమీటర్ల నుండి 1.9 కిలోమీటర్ల మధ్య చెరువు కట్టకు గండి పడగా, ఆ గండికి 100 మీటర్ల మేరకు రింగ్‌బండ్ నిర్మించారు. 1.1 కిలోమీటర్ల నుండి 1.75 కిలోమీటర్ల వరకు సెక్షనింగ్ పనులు పూర్తి చేశారు. 0.83 కిలోమీటర్ల నుండి 1.1 కిలోమీటర్ల వరకు చెరువులోపలి వైపు రివెట్‌మెంట్ చేయాల్సి వుంది. 1.475 కిలోమీటర్ల నుండి 1.91 కిలోమీటర్ల మేరకు చెరువు లోపలి వైపు రివెట్‌మెంట్ పనులను పూర్తి చేసినట్లు నీటిపారుదల శాఖాధికారులు చెబుతున్నారు. ఈ రివెట్‌మెంట్ నిర్మాణం అత్యంత నాసిరకంగా చేశారు.

అసంపూర్తిగానే 'మిషన్ కాకతీయ' పనులు..

గత ప్రభుత్వం కోనారెడ్డి చెరువుకు సంబంధించి మిషన్ కాకతీయ 4వ దశలో రూ.2 కోట్లకుపైగా నిధులు కేటాయించింది. ఈ నిధులతో ఈ చెరువు కిందనున్న మూడు కాలువలకు గైడ్ వాల్స్ నిర్మించాల్సి వుంది. మొదటి కాలువ 8 కిలోమీటర్ల పొడవుంటే ఇందులో 200 మీటర్ల మేరకు గైడ్‌వాల్‌ను నిర్మించారు. రెండో కాలువకు సైతం 200 మీటర్ల వరకే గైడ్‌వాల్ నిర్మించారు. మూడో కాలువకు సంబంధించి కేవలం 100 మీటర్ల వరకే గైడ్‌వాల్ నిర్మించారు. ఈ గణాంకాలన్ని నీటిపారుదల శాఖాధికారులు చెబుతుండగా, వాస్తవంగా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఈ లెక్కలు సైతం తప్పేనని స్పష్టమవుతుంది.

మరోసారి గడువు పెంపుకు ప్రయత్నం..

శాశ్వత మం ్మత్తు పను లను ఏడాదిలోపు పూర్తి చేయాల్సి వుండగా, మరోమారు పనులను పూర్తి చేయడానికి గడువు పెంచాలని ఉన్నతాధికారులకు గుత్తేదారు లేఖ రాయగా, నీటిపారుదల శాఖ అధికారులు సైతం ఇందుకనుగుణంగా లేఖ రాసినట్లు సమాచారం. ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పెండింగ్ పనులు పూర్తి చేయడానికి మరో ఏడాది పట్టే అవకాశముంది. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

'అమ్మ ఆదర్శ' పాఠశాలల మౌళిక వసతుల పనులు 255 పాఠశాలల్లో పూర్తి..

పక్కా భవనాలు లేని 13 ప్రభుత్వ పాఠశాలలు..

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

'నవతెలంగాణ'తో వరంగల్ డీఈవో ఎం.జ్ఞానేశ్వర్

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:



అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించి ఇప్పటికే 255 పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు సంబంధించిన పనులను పూర్తి చేశామని వరంగల్ జిల్లా విద్యా శాఖాధికారి (డీఈవో) మామిడి జ్ఞానేశ్వర్ తెలిపారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో జిల్లాలో విద్యా రంగంలో అభివృద్ధిపై 'నవతెలంగాణ'తో ఆయన పలు విషయాలను పంచుకున్నారు.

నవతెలంగాణ ప్రాంతీయ ప్రతినిధి : జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎంత మేరకు పూర్తయ్యాయి ?

డీఈవో ఎం.జ్ఞానేశ్వర్ : జిల్లాలో అమ్మ ఆదర్శపాఠశాలలకు సంబంధించి ఇప్పటి వరకు 255 పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు సంబంధించి పనులు పూర్తయ్యాయి. ఇందులో పాఠశాలల లీకేజీలు, బాలురు, బాలికల టాయిలెట్ మరమ్మత్తులు, విద్యుద్దీకరణ పనులు, టాయిలెట్లలో నీటి సరఫరా తదితర పనులను చేపట్టడం జరిగింది. జిల్లాలో 645 పాఠశాలలుండగా, 458 పాఠశాలల్లో పనులను చేపట్టారు. 255 పాఠశాలల్లో పూర్తయ్యాయి.

న.తె.ప్రతినిధి: ఈ పథకం కింద ఎన్ని నిధులు మంజూరయ్యాయి..? పూర్తయిన పనులకు ఎంత మేరకు చెల్లింపులు చేశారు.?

ఎం.జ్ఞానేశ్వర్ : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు సంబంధించి రూ.17.26 కోట్లు మంజూరు చేశారు. ఇందులో రూ.4.31 కోట్లను అడ్వాన్స్‌లుగా చెల్లించడం జరిగింది. ఈనిధులతో మొత్తం 645 పనులను చేపట్టాం.

న.తె.ప్రతినిధి: పక్కా భవనాలు లేని ప్రభుత్వ పాఠశాలలు ఎన్ని వున్నాయి.?

ఎం.జ్ఞానేశ్వర్: వరంగల్, ఖిలా వరంగల్ మండలాల్లో 13 పాఠశాలలకు పక్కా భవనాలు లేవు. ఈ13 పాఠశాలలు నేటికీ అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి.

న.తె.ప్రతినిధి: జిల్లాలో ఇటీవల పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు ఎందరు ? ఎన్ని ఖాళీలున్నాయి.?

ఎం.జ్ఞానేశ్వర్: జిల్లాలో తాజాగా నిర్వహించిన పదోన్నతుల కౌన్సెలింగ్ ద్వారా 478 మంది ఉపాధ్యాయులు పదోన్నతులను పొందారు. జిల్లాలో 500పైచిలుకు ఖాళీలున్నాయి. డిఎస్సీలో ఈ ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది.

జిల్లా పంచాయితీ అధికారి దేవరాజును మర్యాద పూర్వకంగా కలిసిన పీసా కో ఆర్డినేటర్, మొబి లైజర్లు

నవతెలంగాణ-ములుగు

జిల్లా పంచాయతీ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఒంటేరు దేవరాజును జిల్లా పీసా కో- ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, జిల్లాలోని తొమ్మిది మండలాల పీసా మండల అధ్యక్షులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పీసా కో-ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, పీసా జిల్లా అధ్యక్షులు డబ్బుల ముత్యాల రావు, అడ్వకేట్ సాయిబాబా, 9 మండలాల అధ్యక్షులు చింత కృష్ణ, వజ్జ రాజు, నవీన్, ఇర్ప రాజు, విజయ్, లక్ష్మీ నారాయణ, సర్వేశ్వర్‌రావు, నరసింహారావు, పాయం రమేష్, చంద్రయ్య, పొదెం నగేష్, జబ్బ కరుణాకర్, తాటి విజయ్ బాబు, పెండకట్ల క్రిష్ణ, గొంది మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజలు అధికారులకు సహకరించాలి

కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ - ములుగు



ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తునందున ప్రయాణాలు చేయ వద్దని, వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. బుధవారం తెలిపారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు జిల్లాలో లోతట్టు గ్రామాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేస్తూ, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, సమీప బంధువు ల దగ్గరికి, పునరావాస కేంద్రాల్లోకి, పంపడం జరుగుతుందని, వాతావరణ శాఖ సూచనల ప్రకారం రానున్న మరో రోజులు అతి భారీవర్షాలు కురువనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ప్రజలు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని, అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలు పనిచేయు విధంగా ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్లు 6309842395. 08717-293246 లేదా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ సిబ్బంది అత్యవసర సేవల్లో ఉన్నందున ఎలాంటి సెలవులు అనుమతించ బడవని తెలిపారు. ప్రజలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నారని యంత్రాంగం అన్ని తానై పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు.

పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలి: ఎంపీడీవో

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని ఆయా గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ శంకర్ సూచించారు. మండలకేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసమావేశంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, ఈసి రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

భూపాల్‌నగర్ గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

ఎంపీడీవో రామకృష్ణ

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం భూపాల్ నగర్ (పందికుంట) గ్రామాన్ని ఎంపీడీవో రామకృష్ణ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కాలనీలోకి వరద నీరు చేరుకొని ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దం భద్రయ్య ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీడీవో స్పందించి గ్రామాన్ని సందర్శించి వెంటనే గుంతలను పూడ్చాలని, డ్రైనేజీలలో పరిశుద్ధపరులను వెంటనే చేపట్టాలని చూడాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

పాఠశాలల మౌళిక వసతుల కల్పనకు కృషి

- 'అమ్మ ఆదర్శ' పనుల్లో 580 పనులు పూర్తి
- మరో 153 పాఠశాలల ప్రతిపాదనలు సిద్ధం
- 'నవతెలంగాణ'తో డిఇఓ డి.వాసంతి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా వుందని, అమ్మఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి వసతుల కల్పన చేపట్టామని హన్మకొండ జిల్లా విద్యా శాఖాధికారి (డిఇఓ) డి.వాసంతి తెలిపారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యా రంగ సమస్యలపై 'నవతెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మౌళిక వసతుల కల్పనకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు.

నవతెలంగాణ ప్రతినిధి : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు ఎన్ని పూర్తి చేశారు ? ఎన్ని పురోగతిలో వున్నాయి ?

డి. వాసంతి : హన్మకొండ జిల్లాలో 508 పాఠశాలలుండగా, ఇందులో అమ్మ ఆదర్శ పాఠశాలలుగా 438 పాఠశాలలు ఎంపిక కావడానికి అర్హత వుంది. ఇందులో 383 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను నియమించాం. తద్వారా 1,136 పనులకు రూ.15.22 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటి వరకు 580 పనులను పూర్తి చేయడం జరిగింది.

న.తె.ప్రతినిధి : మనఊరు మనబడి కార్యక్రమాన్ని గత ప్రభుత్వం చేపట్టింది. ఈ పథకం కింద జిల్లాలో ఎన్ని పాఠశాలల్లో పనులు పూర్తి చేశారు ?

డి. వాసంతి : మన ఊరు మన బడి పాఠశాలల పథకంలో గతంలో 176 పాఠశాలలకు నిధులను మంజూరు చేసినా చాలా పాఠశాలల్లో పనులు పూర్తి కాలేదు.

న.తె.ప్రతినిధి :ఎలాంటి పనులను అమ్మఆదర్శ పాఠశాలల్లో చేపట్టారు?

డి. వాసంతి : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో బాలికల టాయిలెట్స్, మరమ్మతులు, మైనర్, మేజర్ మరమ్మతులతోపాటు విద్యుద్దీకరణ, టాయిలెట్లలో నీటి సరఫరా తదితర పనులను చేపట్టాం.

న.తె.ప్రతినిధి : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు పూర్తి చేసిన చోట చెల్లింపులు ఎలావున్నాయి ? ఇంకాపెండింగ్‌లో చెల్లింపులు ఎన్ని వున్నాయి ?

డి. వాసంతి : ఈ పనులకు సంబంధించి రూ.5.56 కోట్లను చెల్లించడం జరిగింది. ఇందులో రూ.3.08 కోట్లను అడ్వాన్స్‌గా చెల్లించాం.

న.తె.ప్రతినిధి : మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి పథకాల కింద గతంలో ఎంపికై పనులు పూర్తి కాని పాఠశాలల పరిస్థితి ఏమిటీ ?

డి. వాసంతి : తొలుత అమ్మ ఆదర్శ పాఠశాలల ఎంపిక గతంలో మన ఊరు మనబడి పథకం కింద ఎంపికైన పాఠశాలలను ఎంపిక చేయలేదు. ఇప్పుడు తాజాగా గతంలో మనఊరు మనబడి కింద ఎంపికై పనులు ప్రారంభించని 153 పాఠశాలలను అమ్మ ఆదర్శపాఠశాలల కింద ఎంపిక చేయడానికి ప్రతిపాదించాం.

న.తె.ప్రతినిధి : హన్మకొండ జిల్లాలో పక్కా భవనాలు లేని ప్రభుత్వ పాఠశాలలు ఎన్ని వున్నాయి ?

డి. వాసంతి : హన్మకొండ, కాజీపేట నగరాల్లోనే 11 ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనాలు లేవు. ఈ పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి.

న.తె.ప్రతినిధి : జిల్లాలో తాజా పదోన్నతుల్లో ఎంత మంది టీచర్లు లబ్ది పొందారు ? ఇంకా ఎన్ని ఖాళీలున్నాయి ?

డి. వాసంతి : జిల్లాలో ఇటీవల చేపట్టిన పదోన్నతుల్లో 455 మంది ఉపాధ్యాయులు లబ్దిపొందారు. 485 పోస్టులు నేటికీ ఖాళీగా వున్నాయి.

ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు నేత మాచర్ల ఏసోబు మృతి

టేకులగూడెంలో విషాదం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ఛత్తీస్‌గఢ్ దంతెవాడ- బీజాపూర్ అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో హన్మకొండ జిల్లా టేకులగూడెంకు చెందిన మాచర్ల ఏసోబు ఎలియాస్ జగన్ ఎలియాస్ దాదా రణదేవ్ మృతిచెందినట్లు దంతెవాడ ఎస్పీ ప్రకటించారు. 1980లో పీపుల్స్‌వార్‌లో చేరిన మాచర్ల ఏసోబు ప్రస్తుతం మావో యిస్టు పార్టీ మిలిటరీ ఇన్‌ఛార్జి, కేంద్ర కమిటీ సభ్యుడు, మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్ బార్డర్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. అంచలంచెలుగా ఎదిగిన ఏసోబు కేంద్ర కమిటీస్థాయికి చేరాడు. రణదేవ్ భార్య మాచర్ల లక్ష్మమ్మ గత ఏడాది మృతిచెందింది. కాజీపేట మండలం టేకులగూడెం నుండి మావోయిస్టు పార్టీలో కొన్ని దశాబ్దాలుగా ఎంతోమంది అజ్ఞాతంలో మావోయిస్టు పార్టీ నేతలుగా పనిచేశారు. పలువురు మృతిచెందగా, మరికొంత మంది జనజీవన స్రవంతిలో కలిసి సామాన్య జీవితాన్ని గడుపుతున్నారు. మాచర్ల ఏసోబు మృతితో టేకులగూడెం విషాదంలో మునిగింది. ఏసోబు కుటుంబసభ్యులు ఇప్పటికే ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లినట్లు తెలుస్తుంది. ఏసోబు మృతదేహాన్ని తీసుకురావడానికి కుటుంసభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కాకతీయ యూనివర్శిటీ భూములను కాపాడాలి

నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ భూములను రక్షించి కెయూ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి యూనివర్సిటీ భూములను కబ్జా చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. బుధవారం కేయూలో కేయూ అధ్యక్షులు దూడపాక నరేందర్ ఆధ్వర్యంలో ని ర్వహించిన సమావేశంలో నరేష్ హాజరై మాట్లాడుతూ ఎన్నోసార్లు యూని వర్సిటీ అధికారులకు యూనివర్సిటీ భూములను కబ్జా చేసిన వారిపైన చర్య లు తీసుకొని యూనివర్సిటీ భూములను రక్షించి యూనివర్సిటీ చుట్టూ ప్రహ రీ గోడ నిర్మించాలని వినతిపత్రాలు ధర్నాలు చేసినా యూనివర్సిటీ అధికారు లు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.

ఇప్పటికైనా ఇంచార్జ్ వీసీ స్పందించి యూనివర్సి టీ భూములను కాపాడాలన్నారు. ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ కేయూ ప్ర ధాన కార్యదర్శి బండారి పృథ్వీరాజ్, ఏబీఎస్ఎఫ్ కేయూ ఉపాధ్యక్షులు హర్షం చరణ్, అశోక్, రాజు, కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

సైనిక్ స్కూల్ ను వెంటనే ఏర్పాటు చేయాలని తమ సమాజ్ విద్యార్థి సంఘం వ్యవస్థాపకులు వెల్దండి సుధాకర్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2015 మార్చి మాసంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైనిక్ స్కూల్ ఏర్పాటుకు అంగీకారాన్ని కుదుర్చుకున్నాయని అన్నారు. అప్పుడున్న ప్రభుత్వాల అంగీకారం మేరకు 2016లో తెలంగాణ రాష్ట్రానికి వరంగల్ నగరంలోని ధర్మసాగర్ మండలం చిలుకుర్తి గ్రామంలో 49.32 ఎకరాల భూమిని కేటాయించారని గుర్తు చేశారు. అది ఇప్పటివరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఏమాత్రం స్కూల్ నిర్మాణ పనులు జరగకపోవడం చాలా బాధాకరమని విమర్శించారు. సైనిక్ స్కూల్ నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఉన్నప్పటికీ పనుల విషయంలో అలసత్వాన్ని వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే నిర్మాణాలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.

సైనిక్ పేద విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు దారి చూపెట్టిన వారవుతార వారుప్రభుత్వానికి సూచించారు.

పార్ట్‌టైం స్వీపర్‌కి సన్మానం

నవతెలంగాణ-దామెర



దామెర మండలంలోని తక్కలపాడు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గత 32 సంవత్సరాలుగా పార్ట్ టైం స్వీపర్ గా పనిచేసి నేడు పదవి విరమణ పొందిన గోంగూర రామచంద్రును పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఏపిపిసి చైర్మన్ సంధ్య, గ్రామస్తులు కమలాకర్ ,రాజకుమార్ ఘనంగా సన్మానించారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజించండి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి



పర్యావరణ కాలుష్య రహిత మట్టి గణపతి విగ్రహాలను పూజించండి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పిలుపునిచ్చారు. ఈ నెల 7 శనివారం జరుగు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ప్రజలు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని కలెక్టర్ అన్నారు. మట్టి గణపతులను ప్రతిష్టించడం, నిమజ్జనంలో పర్యావరణం కాలుష్యం కాకుండా వుంటుందన్నారు. అదేవిధంగా మట్టి గణపతులను తయారుచేసే కుమ్మరి, శాలివాహన కులము వారికి ప్రోత్సాహము మరియు ఆర్థిక తోడ్పాటు అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా పరిధిలోని గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్, పరకాల మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ మరియు జిల్లా కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు కుమ్మరి,శాలివాహనుల చే తయారు చేయబడిన మట్టి గణపతి విగ్రహాలను ప్రజలు ఎక్కువ సంఖ్యలో ప్రతిష్టించే విదంగా ప్రోత్సహించాలని ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

చిట్‌ఫండ్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గల తిరుపతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజల సొమ్మును చిట్టీలు, డిపాజిట్ల పేరుతో డబ్బులు వసూలు చేసుకుని వారికి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న ప్రైవేటు చిట్‌ఫండ్ యాజమాన్యాలపై చర్యలు తీసుకుని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డీవైఎఫ్ఐ జి ల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ కుమార్‌పల్లిలో డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టీలు, డిపాజిట్లు చేసుకునే సమయంలో అనేక మాయ మాటలు చెప్పి గడువు ముగిశాక చెల్లించిన డబ్బులను తిరిగి ఇవ్వమంటే ఇవ్వకుండా, వారి కార్యాలయం దగ్గరికి వెళితే ఎవరూ లేకుండా తాళాలు వేసి ఉండడంతో బాధితులు వెనుతిరిగి పోతున్నారన్నారు. చిట్‌ఫండ్ యాజమాన్యాలు మాత్రం వాళ్ళ బాధలు పట్టించుకోకుండా ప్రజల సొమ్ముతో జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల సొమ్మును తిరిగి ఇవ్వాలని గతంలో సంబంధిత అధికారులు, పోలీసులు ఆదేశాలు జారీచేసినా వాటిని తుంగలోకి తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలను మోసం చేసిన ప్రైవేట్ చిట్ ఫండ్ యజమాన్యాలపై చర్యలుతీసుకొని వారి ఆస్తులను జప్తు చేయాలన్నారు. ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును తిరిగి ఇప్పించాలని తిరుపతి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మాటూరి సతీష్, కోడెపాక ప్రశాంత్, జి. అఖిల్, సురేష్, రవితేజ నవీన్, శ్రావణ్ పాల్గొన్నారు.

నగరంలో నీటమునిగిన ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నయీంనగర్



గత రెండు మూడు రోజులగా కురుస్తున్న అకాల వర్షాలకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ పరిధిలోని భీమారం నక్షత్ర కాలనీ, బాలానగర్ కాలనీలో నీట మునిగిన పలు ప్రాంతాలను అధికారులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు సందర్శించారు. కాలనీ లోని ప్రతి వాడవాడన తిరుగుతూ సమస్యలను వింటూ గత ప్రభుత్వం స్మార్ట్ సిటీ ఫండ్స్ వినియోగించుకోక తిరిగి వెళ్లిపోగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు వెనక్కి తీసుకురావడం జరిగిందన్నారు. అలానే స్మార్ట్‌సిటీ ఫండ్స్ నుంచి 55వ డివిజన్ అభివృద్ధికి రూ. 2కోట్ల నిధులు కేటాయించాలని కమిషనర్ కోరనున్నట్లు తెలిపారు. సత్వరమే సీడీఎఫ్ నిధుల నుంచి రూ.10లక్షలు ఇచ్చి సీసీ రోడ్, డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తానని, కాలనీ ప్రజలకు ఎవరికి కూడా సీజనల్ వ్యాధులురాకుండా మున్సిపల్ సిబ్బంది ఆయిల్‌బాల్స్, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మీరు కూడా జాగ్రత్తగా ఉండి మీ ఆరోగ్యాలను అనారోగ్యంబారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, 56 డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, డివిజన్ నాయకులు మార్కరాజు (డైని), రణధీర్, కాలనీ అధ్యక్షుడు సారంగపాణి, సొసైటీ సభ్యులు మహిళలు, మున్సిపల్ అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

నమ్మించి మోసంచేస్తున్న సైబర్ నేరస్థుడి అరెస్టు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశ వ్యాప్తంగా పెట్టుబడుల ముసుగుల్లో ప్రజలను నమ్మించి కోట్లల్లో కొల్లగొట్టిన ప్రజాధనాన్ని సైబర్ నేరగాళ్ళ వ్యక్తిగత ఖాతాలకు మళ్ళీస్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన సైబర్ నేరగాన్ని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వరంగల్ కమిషనరేట్ విభాగానికి చెందిన వరంగల్ సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం అరెస్టు చేసారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ సైబర్ క్రైమ్స్ ఏసిపి విజయ్‌కుమార్ వివరాలను వెల్లడిస్తూ తమిళనాడు రాష్ట్రం చెన్నై ప్రాంతానికి చెందిన మరియా బెనెడిక్ట్ (38) గత కొద్ది రోజులుగా దేశవ్యాప్తంగా ప్రజలను నమ్మించి పెట్టిన డబ్బుకు రెట్టింపు డబ్బు తిరిగి వస్తుందని మోసంచేసి కోట్లల్లో డబ్బు కొల్లకొడుతూ పోలీసులకు చిక్కకుండా, దోచుకున్న డబ్బు మరింత భద్రం చేసుకోనేందుకుగాను సైబర్ నేరగాళ్ళు దొచుకున్న డబ్బును నిందితుడి ఖాతాకు మళ్ళీంచేవారు. నేరగాళ్ళు మళ్ళీంచిన డబ్బును నిందితుడు బ్యాంక్ నుండి డబ్బును విత్‌డ్రా చేసేవాడు.

ఇలా వచ్చిన డబ్బును నిందితుడు క్రిప్టో కరెన్సీ, డాలర్స్‌గా మార్చి తిరిగి సైబర్ నిందితుల సంబంధించి వ్యక్తిగత ఖాతాలకు జమ చేసేవాడు. గత నెల హనుమకొండ నగరంలో పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్ళ చేతుల్లో రూ.33.50 లక్షలు నష్టపోవడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు అధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సైబర్‌క్రైమ్ పోలీసులు బాధితుడు నష్టపోయిన డబ్బును సైబర్ నేరగాళ్ళు నిందితుడి బ్యాంక్ ఖాతాకు మళ్ళీంచినట్లుగా గుర్తించి పోలీసులకు అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకోని నిందితుడి అచూకీ కనుగొని మంగళవారం పోలీసులు నిందితుడిని చెన్నైలో అరెస్టు చేసి వరంగల్ కమిషనరేట్‌కు తరలించారు.

నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐలు చరణ్, శివకుమార్, ఏ.ఏ.ఓ సల్మాన్‌పాషాను రాజేష్‌రెడ్డి, కానిస్టేబుళ్ళు అంజనేయులు, రాజును పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

మొక్కుబడిగా సాగిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

- సామాజిక తనిఖీ నివేదికలను వెల్లడించిన టీం సభ్యులు
- పలు గ్రామాల్లో మరణించిన మునగ మొక్కలు
- ఉపాధి పనుల వద్ద ఏర్పాటుచేయని నేమ్ బోర్డ్స్
- ఏడాది మొక్కలు ఉంటేనే బిల్లులు చెల్లించాలి
- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పీడీ నాగ పద్మజ



నవతెలంగాణ-శాయంపేట

15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగింది. మండల పరిధిలోని 24 గ్రామాలలో ఏప్రిల్ 1, 2023 నుండి మార్చి 31, 2024 వరకు రూ.3.97 కోట్ల నిధులతో జరిగిన ఉపాధి పనులపై 1సామాజిక తనిఖీ టీం సభ్యులు ఆగస్టు 22 నుండి సెప్టెంబర్ 3 వరకు గ్రామాలలో తనిఖీ నిర్వహించి గ్రామసభల్లో వెల్లడించి బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఓపెన్‌ఫోరంలో తుది నివేదికను వెల్లడించారు. ఈ ప్రజా వేదికకు ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ కే.నాగపద్మజ, ప్లాంటేషన్ మేనేజర్ పి. శ్రీనివాస్‌రెడ్డి, అంబుడ్స్‌మెన్ కే.నాగరాజు, క్యూసీ పి.శ్రీనివాస్, డిటిసి ఈసి కే. శ్రీధర్‌రావు, ఏఎంవీ డివిసి ఎస్.సాగరిక, ఎంపీడీవో ఫణీచంద్ర పాల్గొనగా సామాజిక తనిఖీటీం సభ్యులు గ్రామాల వారీగా నివేదికలను వెల్లడించారు. పెద్దకొడపాక లో 962 మునగచెట్లకు 700 మొక్కలు చనిపోయాయని దీనికి 32,988లు ఖర్చు అయినట్లు తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో వెంటనే మొక్కలను నాటించాలని డిఆర్డిఓ తెలిపారు. మొక్కలు సంవత్సరం పాటు ఉంటేనే రైతులకు పేమెంట్ చేయాలని, దీంతో మొక్క బతికించుకోవడానికి రైతులు కష్టపడతారని తెలిపారు. గ్రామంలో ఆదివారం కూడా పనులు చేసినట్లు రికార్డు ఉందని గ్రామ సభలో కూలీలు పనిచేసినట్లు రాసి ఇచ్చారని, ఆరుగురు కూలీలు పనిచేయలేదని పేమెంటు అయిందని తెలుపగా, కూలీల నుండి డబ్బులు రికవరీ చేయాలని ఆదేశించారు. సాదోనిపల్లి గ్రామ నర్సరీలో 18వేల మొక్కలు పెంపకం చేపట్టగా, 11వేల మొక్కలు ఫారెస్ట్ అధికారులకు పంపిణీ చేశామని చెప్పున్నారని, రికార్డు చూపెట్టడం లేదని వెల్లడించారు. వెంటనే రికార్డులను చూపించాలని ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులను డిఆర్డిఓ ఆదేశించారు.

కొన్ని గ్రామాలలో ఉపాధి పనుల వద్ద నేమ్ బోర్డులు ఏర్పాటు చేయలేదని, రికార్డులు సరిగా రాయలేదని, ఎక్కువగా మునగ మొక్కలు చనిపోయాయని, మస్టర్‌లో కొట్టివేతలు ఉన్నాయని టీం సభ్యులు వెల్లడించారు. ఉదయం 10 గంటల నుండి రాత్రి వరకు ప్రజా వేదిక కొనసాగింది. శాయంపేట గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వసంత, గొట్టిముక్కుల చక్రపాణిలు తాము 2019 లో అధికారుల ఆదేశాల మేరకు ఇంకుడు గుంతలు తవ్వించామని, కొన్నింటికి బిల్లులు వచ్చాయని, మరి కొన్నింటికి బిల్లులు రావాల్సి ఉందని, పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నామని, మూడు ప్రజావేదికలలో మెమోరండాలు సమర్పించామని అయినప్పటికీ తమకు బిల్లులు చెల్లింపులు జరగలేదని డిఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు.

ప్రజా వేదికలో రూ. 28,947 జరిమానాలు

15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికలో 28,479 రూపాయల జరిమానాను డిఆర్డిఓ కే.నాగపద్మజ విధించారు. శాయంపేట, పెద్దకోడెపాక, సాదోనిపల్లి, ప్రగతిసింగారం, తహరాపూర్ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.6,108లు జరిమానా విధించగా, ప్రగతి సింగారం, కొత్తగట్టు సింగారం, సూర్య నాయక్ తండ, మైలారం, జోగంపల్లి గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్‌లకు రూ.7,220,లు, నూర్జహాన్ పల్లి, కొప్పుల, కాట్రపల్లి, పత్తిపాక, రాజుపల్లి, గోవిందాపూర్ గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు రూ.15,619లు జరిమానా విధించారు. మొత్తంగా 28 వేల 947 రూపాయల జరిమానాలను డిఆర్‌డిఓ నాగపద్మజ విధించారు.

ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిట్ ఎస్ టి ఎం సాయి జ్ఞానేందర్, డిఆర్పీలు నాగరాజు, రజిత, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మెప్మా ఆర్‌పీ ఇంటి ముందు మహిళ బైఠాయింపు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తన వద్ద అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడం లేదంటూ హనుమకొండ డబ్బాల ప్రాంతానికి చెందిన ఓ మహిళ లష్కర్ బజార్ బొక్కల గడ్డలోని మహిళా సంఘాల ఆర్పి ఇంటి ముందు బైఠాయించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా బాధిత మహిళ కొత్తిండ్ల పద్మ విలేకరులతో మాట్లాడుతూ 33 సంఘాలకు మెప్మా ఆర్‌పీ అయిన ధనియాల సునీతకు గత ఆరేళ్ల క్రితం రూ.10.50 లక్షలు అప్పుగా ఇవ్వడం జరిగిందని చెప్పారు. అప్పు తిరిగి ఇవ్వమని పలుమార్లు అడిగినా తప్పించుకొని తిరుగుతుందని బాధితురాలు ఆవేదన వెళ్లబుచ్చారు. ఈ విషయంపై గతంలో హనుమకొండ సీఐకి ఫిర్యాదు చేయగా ఆయన సమక్షంలో ఆరు నెలల్లో డబ్బులు పూర్తిగా చెల్లిస్తానని చెప్పి అగ్రిమెంట్ రాసి ఇచ్చిందని చెప్పారు. గడువు దాటినా అగ్రిమెంట్ ప్రకారం ఇవ్వలేదన్నారు. తనకు భర్త లేదని, కూతురు వివాహం నిశ్చయం జరిగిందని, పెళ్లి చేయడానికి తన దగ్గర డబ్బులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సీఐతో పాటు మెప్మా అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. తాను కూడా మహిళా సంఘం గ్రూపులో సభ్యురాలిగా ఉన్నానని చెప్పారు. సదరు మహిళ సునీత నుంచి తనకు డబ్బులను తిరిగి ఇప్పించాలని వేడుకుంది. దీనిపై పోలీసు, మెప్మా అధికారులు తక్షణమే స్పందించి తనకు న్యాయం చేయాలని బాధిత మహిళ పద్మ మీడియా ముఖంగా వేడుకున్నారు.

గురువు స్థానం వెలకట్టలేనిది

- జీవితంలో ఉన్నత స్థానం గురువుకే ఇస్తాం
- విద్యార్థి అభివద్ధి గురువుకు సంతోషం
- ఎర్రగట్టుగుట్ట షైన్ స్కూల్ డైరెక్టర్ జక్కుల శ్రీనివాస్‌యాదవ్

నవతెలంగాణ-నయీంనగర్



ప్రతీఒక్కరి జీవితంలో గురువు పాత్ర చాలా అమోఘమైనదని.. గురువుస్థానం వెలకట్టలేనిదని ఎర్రగట్టుగుట్ట షైన్‌స్కూల్ డైరెక్టర్ జక్కుల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. నేడు గురుపూజోత్సవం సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా గురుపూజోత్సవం జరుపుకుంటామన్నారు. ఉపాధ్యాయుడైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రెండుసార్లు ఉపరాష్ట్రపతిగా ఒకసారి రాష్ట్రపతిగా పనిచేసిన రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడని చెప్పారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుపాత్ర చాలా గొప్పది అన్నారు. సమాజంలో అన్నివృత్తుల కంటే ఉపాధ్యాయవృత్తి ప్రత్యేకమైనదని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు.. ఉపాధ్యాయుడు కంటే మెరుగైన స్థాయికి చేరుకున్నప్పుడు చాలా సంతోషపడే వ్యక్తి ఉపాధ్యాయుడు అన్నారు. తాను కొవ్వొత్తిలా కరుగుతూ ఉపాధ్యాయులకు విద్యాబోధన చేస్తాడని పేర్కొన్నారు. తల్లిదండ్రుల తర్వాత ప్రతి ఒక్కరిలోనూ గురువులకు ప్రత్యేక స్థానం ఎప్పటికీ ఉంటుందని చెప్పారు.

విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్న చదువు చెప్పిన గురువులను మర్చిపోకూడదని సూచించారు. విద్యార్థి జీవితం ఎలా ఉంటుందనేది గురువు పైనే ఆధారపడి ఉంటుందన్నారు. అలాంటి గురువులకు సమాజంలోని ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలన్నారు. ఎర్రగట్టుగుట్ట షైన్‌స్కూల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులందరినీ ఉన్నత స్థానాలకు చేర్చడమే గురువుగా తమ లక్ష్యంమని జక్కుల శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన ఎండి షర్ఫుద్దీన్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. షర్ఫుద్దీన్ నిరుపేద కుటుంబానికి చెందినవాడు కావడం, ఇటీవల కురుస్తున్న వర్షాలకు అతనిఇల్లు కూలిపోవడంతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు బాధిత కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రూ.5వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల రమేష్, మాజీ సర్పంచ్ పోతు కృష్ణమూర్తి, నాయకులు శానం కుమారస్వామి, సప్పిడి నాగరాజు, కత్తుల లక్ష్మణ్, రాపర్తి రమేష్, పోతు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కలలు సాకారం చేసుకోవాలి

నవతెలంగాణ-ధర్మసాగర్



ప్రతి విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థి దశలో ఉన్నప్పుడే కన్న కలలను సాకారం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు బి.నాగేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని మల్లక్‌పల్లి జెడ్పిహెచ్ఎస్ లో జరిగిన సమావేశంలో రెవరెండ్ ఫాదర్ ఆర్.ఇన్నారెడ్డి సహకారంతో రూ.40వేల విలువగల వస్తువులు నోటుబుక్, కంపాస్ బాక్సులు, టీ షర్ట్స్,బెల్ట్స్, పదవ తరగతి విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ గైడ్ అందజేశారు. అనంతరం ఫాదర్ ఇన్నారెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. భగవంతుడు నాకు ఇచ్చినటువంటి ఆర్థిక పరమైన వెసులుబాటు ద్వారా నేను ఇవ్వగలుగుతున్నానని నాకు స్ఫూర్తిప్రదాతలైన అబ్దుల్ కలాం, మదర్‌థెరిసా అని చెప్పారు. అబ్దుల్ కలాం నుండి కలలు కనాలని, ఆ కన్న కలలను సాకారం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మదర్‌థెరిసా నుండి సేవాదృక్పథాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిధరాచారి, రాధిక, సోమశేఖర్, ప్రేమ్ రెడ్డి, రాజమహమ్మద్, నవీన్ కుమార్, వినయ్ కుమార్, రజిత, మైసయ్య, బిక్షపతి, ప్రేమ్‌చంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం

నవతెలంగాణ-సుబేదారి

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని ఈ నెల 5 వ తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో మధ్యాహ్నం 3గంటలకు జిల్లాస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించబడుతాయని హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి తెలిపారు. ప్రజా ప్రతినిధులు, జిల్లాకలెక్టర్, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని డిఈఓ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యారంగంలో విశేష కృషి చేసిన 31మంది ఉపాధ్యాయులను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించబోతున్నామని తెలిపారు. హనుమకొండ జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రధానోపాధ్యాయుల విభాగం నుండి తెలంగాణ రెసిడెన్సియల్ బాలికల జూనియర్ కళాశాల హసన్‌పర్తి ప్రిన్సిపాల్ కే. ఇందుమతి ఎన్నికైనట్లుగా తెలిపారు.

ఎర్రబెల్లిలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం


నవతెలంగాణ-వేలేరు

ఆగస్టు 31న పదవీ విరమణ పొందిన ఎస్జీటీ ఉపాధ్యాయురాలు కిషోరి - రవిరాజు, ఇటీవల బదిలీపై వెళ్లిన ఎస్జీటి ఉపాధ్యాయుడు పిట్టల వెంకటేశ్వర్లకు ఎంపీపీఎస్ ఎర్రబెల్లి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జెడ్పిహెచెస్ వేలేరు కాంప్లెక్స్ గెజిటెడ్ హెచ్ఎంజి రాజన్న, మండల విద్యాశాఖ నోడల్ అధికారి గెజిటెడ్ హెచ్ఎం ఎం చంద్రమౌళి, పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షులు రొండ్ల భానుప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పతంగి సమ్మయ్యలు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన కిషోరి, బదిలీపై వెళ్లిన వెంకటేశ్వర్లు ఎంపీపీఎస్ ఎర్రబెల్లిలో విద్యార్థులకు వారి అభివృద్ధికి విద్యాబుద్ధులు నేర్పించి చిరస్మరణీయమైన సేవలనందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ఎర్రబెల్లి ఉపాధ్యాయబందం, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లలిత, సభ్యులు, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్ , రాజ్ కుమార్, అంగన్వాడీ సిబ్బంది, కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోలీసుల అదుపులో గంజాయి ముఠా ?

రెండుకిలోలు గంజాయి స్వాధీనం ?



నవతెలంగాణ-గణపురం

మండలంలోని బస్వరాజుపల్లి గ్రామ సమీపంలో బుధవారం గణపురం పోలీసులు గంజాయి ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారి నుండి రెండు కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన అయిదుగురు వ్యక్తులు భద్రాచలం నుండి తీసుకువచ్చినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. విషయాన్ని పోలీసులు ధృవీకరించడం లేదు.

విద్యుత్ సౌధ-మహాధర్నాకు తరలిన కేటీపీపీ బీసీ, ఓసీ ఉద్యోగులు



నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో పని చేస్తున్న బీసీ, ఓసీ వర్గాల ఉద్యోగులు బుధవారం విద్యుత్ సౌధ మహాధర్నాకు భారీ ఎత్తున తరలివెళ్లారు. హైకోర్టు ఉత్త ర్వుల ప్రకారం 2 జూన్ 2014 నుండి ఇచ్చిన అన్ని ప్ర మోషన్స్ సమీక్షించి నష్టపోయిన బీసీ, ఓసీ ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలని, సర్వీస్ రెగ్యులేషన్ ప్రకారం నేరుగా నియమించబడిన ఉద్యోగులకు మెరిట్ ఆధారం గా సీనియారిటీని ప్రకటించాలని, కండిషన్ లతో కల్పి స్తున్న పదోన్నతుల పై జుడిషియల్ కమిషన్ చే విచారణ జరిపించాలని కోరారు. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఓసీ జేఏసీ నాయకులు అశోక్, బాలబ్రహ్మాచారి, ఫణికుమార్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవం..

తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థకు మరింత జీవం పోస్తోంది. కోట్లాది రూపాయల నిధులతో సకల వసతులు సమకూర్చుకొని కార్పొరేటు దీటుగా తయారైంది. అమ్మ ఆదర్శ పాఠశాలలతో ఎవరూ ఊహించనంతగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారగా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నది. ఇంకా ఇంగ్లిష్ మీడియంతోపాటు డిజిటల్ బోధన అందిస్తుండగా, ఏటా ఉత్తీర్ణత శాతం పెరుగు తున్నది. ఫలితంగా ఏయేటికాయేడు ప్రవేశాల కోసం పోటీ నెలకొంటున్నది. అనతి కాలంలో పెద్ద ఎత్తున గురుకులాలు, కేజీబీవీలు, ఇంటర్, డిగ్రీ గురుకుల కాలేజీలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. జూనియర్, డిగ్రీ కాలేజీల్లోనూ మౌలిక వసతులు సమకూరాయి. గణపురం మండలం గాంధీనగర్ (మైలారం) గుట్టపైన ఒకే చోట గురుకుల పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం అడుగులు వేస్తుంది. దీంతో భూపాలపల్లి ఎడ్యుకేషన్ హబ్‌గా మారనుంది.' అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ వివరించారు. నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యారంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులపై ఆయన నవతెలంగాణ ముఖాముఖితో ముచ్చటించారు. వివరాలు ఆయన మాటల్లోనే...

- ఎడ్యుకేషన్ హబ్‌గా భూపాలపల్లి
- సకల వసతులతో సర్కారు విద్య
- 'అమ్మ ఆదర్శ పాఠశాలలలో సమూలమార్పులు
- కార్పొరేట్ గా దీటుగా ఇంగ్లిష్ మీడియం బోధన
- సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం
- ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్కులపంపిణీ
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో పాఠశాలలు ? విద్యార్థుల సంఖ్య ఎంత?

డీఈఓ : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాలలో మొత్తం 505 పాఠశాలలు ఉండగా, 69 హై స్కూల్స్, 319 ప్రైమరీ పాఠశాలలు, 44 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, 11 కేజీబీవీలు, 6 మోడల్ పాఠశాలలు, 1 అర్బన్ పాఠశాలలు కొనసాగుతున్నాయి. మొత్తం 46,632మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇందులో 22587 బాలురు ఉండగా, 21693 బాలికలు ఉన్నారు.

నవతెలంగాణ : విద్యా బోధన ఎలా జరుగుతోంది ?

డీఈఓ : ప్రధానంగా ఫౌండేషన్ లిటరరీ న్యూమరేషన్ ఆధ్వర్యంలో మూడవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదివే వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యను అందిస్తున్నాం. ప్రతి పాఠశాలలోనూ సాంకేతిక పరమైన బోధన సాగించాలనే సంకల్పంతో డిజిటల్ తరగతులను పాఠశాలల్లో ప్రారంభించారు. ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేశారు. మూడు ఎస్ఈడీ స్క్రీన్లు, ట్యూబ్లు, జనరేటర్, గ్రీన్బోర్డు, బ్యాటరీతో డిజిటల్ తరగతి గదులు రూపుదిద్దుకున్నాయి. ఇదిలా ఉంటే పదవ తరగతి విద్యార్థుల పై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాం. నేషనల్ అచీవ్ మెంట్ సర్వే ప్రకారం వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుంది. జిల్లాలో 10/10 జీపీఏ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.



అమ్మ ఆదర్శ పాఠశాలల పరిస్థితి ఎలా ?

డీఈఓ : జిల్లాలో 505 పాఠశాలు ఉండగా, అందులో 254 పాఠశాలను అమ్మ ఆదర్శ పాఠశాలకు ఎంపిక జరిగింది. ఇప్పటి వరకు 182 పాఠశాలల్లో తరగతి గదులు, ప్రహరీలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ వెలుగులు, లాంటి సౌకర్యాలను కల్పించడం జరిగింది. ఇంకా 85 పాఠశాలలో పురోగతిలో ఉన్నాయి. పాఠశాలల్లో విద్యార్థులందరికీ సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం.

జిల్లాలో గురుకులాల పరిస్థితి ?

డీఈఓ : తెలంగాణ సాంఘిక, మైనార్టీ, గిరిజన, బీసీ సంక్షేమ శాఖలతో పాటు సాధా రణశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 8 గురుకులాలను ఏర్పాటు చేశారు. ఈ గురుకులాలు ఏటేటా ఉన్నతీకరణ చేసుకుంటూ ప్రస్తుతం అన్ని జూనియర్ కాలే జీలుగా మారిపోయాయి. 6 నుంచి 12వ తరగతి వరకు విద్యా ర్థులకు ఉచిత భోజనం, వసతి, బోధన అందిస్తున్నాం. ఒక గురుకుల విద్యార్థి పై ఏటా ప్రభుత్వం రూ. 1.25 లక్షలను ఖర్చు చేస్తోంది.

జిల్లాలో ఎన్ని మోడల్ స్కూల్స్ ఉన్నాయి?

డీఈఓ : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొగుళ్లపల్లి, గణపురం, కాటారం, మలహ రావు, మహాముత్తారం, చిట్యాల మండలాల్లో మోడల్ పాఠశాలను ఏర్పాటు చేసింది. 2,999 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ విద్యా సంవత్సరానికి ఒక్కొక్క మోడల్ స్కూల్‌లో 8వ తరగతిలో 100 సీట్ల చొప్పున మొత్తం 600 సీట్లతోపాటు 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించి భర్తీ చేశారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకుం టున్న విద్యార్థులకు వత్తి విద్యా కోర్సుల్లో తర్ఫీదు ఇస్తున్నారు. ఇంటర్ విద్యార్థులకు జేఈఈ, నీట్, ఎంసెట్, తదితర పోటీ పరీక్షలకు నిపుణుల ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నది. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల కస్తూర్బా, మోడల్ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరిగింది.

ఇంగ్లీష్ బోధన ఎలా కొనసాగుతుంది?

డీఈఓ : విద్యార్థులు మరింతగా రాణించాలన్నా పోటీ ప్రపంచంతో పోటీ పడాలన్నా ఆంగ్ల విద్య అవసరం. ఈ మేరకు ప్రాథమిక పాఠశాలస్థాయి నుంచి ఇంగ్లిష్ మీడియంలో బోధించేందుకు అనుమతించింది. మోడల్ సూల్స్, గురుకులాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో ఆంగ్ల బోధన సాగు తున్నది. కస్తూర్బా రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్ లోను వసతులను మెరుగు పర్చారు.

క్రీడలు, సాంకేతిక పరిజ్ఞానం ఎలా ఉంది?

డీఈఓ : గతంలో క్రీడా నిధి కింద, పిల్లల వద్ద నుంచి వసూలు చేసిన డబ్బులతో క్రీడలను నిర్వహించేవారు. అయితే విద్యాహక్కు చట్టంతో పిల్లల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు వీలు లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడా నిధితో సంబంధం లేకుండా ప్రతి పాఠశాలకూ క్రీడా నిధులను మంజూరు చేసింది. ప్రతి ప్రాథమికోన్నత పాఠశాలకు ఐదువేలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు 10వేల చొప్పు న పాఠశాలలకు క్రీడానిధులను గత విద్యా సంవత్సరం అం దించింది. ఈ నిధులతో పాఠశాలల్లో మళ్లీ క్రీడలు ప్రారంభ మయ్యాయి. జిల్లాలోని అన్ని పాఠశాలలో ఇప్పటికే కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్బాల్, హ్యాండ్ బాల్‌లో రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయికి ఎంపిక అయ్యే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగింది.

జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీల వివరాలు ?

డీఈఓ : జిల్లాలో 12 మండలాల గాను కేవలం నలుగురు ఇన్చార్జి ఎంఈఓలు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 2016 లో అప్పటి ప్రభుత్వం1804 పోస్టులను మంజూరు చేసింది. కానీ 1432 మందిని మాత్రమే భర్తీ చేయగా, 140 సీఆర్పీలు విధుల్లో ఉన్నారు. ఇప్పటివరకు 378 పోస్టులు ఖాళీగా ఉన్నా యి. గత ఆగస్టు డీఎస్సీ పూర్తి చేసి భర్తీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు అమలు కాలేదు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా ?

డీఈఓ : తప్పనిసరిగా సమయపాలన పాటించాలి. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు 9 గంటలకే చేరుకోవాలి. సాకులు చెప్పి నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

నాణ్యమైన బోధనకు 'ఆదర్శం'

పదికి ప్రత్యేక కార్యాచరణ : ఎడ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దూడ వెంకటేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

పేద విద్యార్థులకు నాణ్యమైన బోధనను అందించడమే తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రత్యేక ఆదర్శమని మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దూడ వెంకటేష్ అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ప్రిన్సిపాల్‌తో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ..

మోడల్ స్కూల్‌లో విద్యాబోధన, ఫలితాలు ?

ప్రిన్సిపాల్ : 2019 నుంచి 2024 వరకు పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాం. ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తీర్ణత సాధిస్తున్నారు. విద్యార్థులకు అర్హులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన అంగ్ల బోధన అందించేలా చూస్తున్నాం.

పాఠశాలల్లో క్రీడలు,వత్తి విద్య ?

ప్రిన్సిపాల్ : ముఖ్యంగా సైన్స్‌ఫేర్, ఒకేషనల్ వత్తి విద్య కోర్సులు ట్రెనింగ్, హెల్త్ కేర్, రిటైన్ శిక్షణా తరగ తులు నిర్వహిస్తున్నాం. పలువురు విద్యార్థులు టాలెం ట్ అవార్డులు సైతం పొందారు. ఇన్స్ ఫైర్‌లో 20మంది, ఎన్ఎంఎంఎస్‌లో ముగ్గురు 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులు స్కాలర్ షిప్‌లు పొందుతున్నారు.

పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలు ?

ప్రిన్సిపాల్ : పాఠశాలలో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు మొత్తం 481 బాల బాలికలు ఉన్నారు. ఉపాధ్యాయులు 14మంది రెగ్యులర్, హావర్లీ బెస్-4గురు, వత్తి విద్య బోధించేవారు ఇద్దరు ఉన్నారు. అలాగే పాఠశాలలో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలికలకు హాస్టల్ వసతి ఉంది. ప్రస్తుతం వసతి గృహంలో 82 మంది బాలికలు ఉన్నారు.

పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు ?

ప్రిన్సిపాల్ : ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలకు కల్పిస్తున్న వసతులు పేద విద్యార్థులకు వరం లాంటివి. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, రెండు జతల ఏకారుప దుస్తులు, క్రీడల కిట్స్, డిజిటల్ విద్య తదితరవి ప్రభుత్వం అందజేస్తోంది.

10వ తరగతి పట్ల ప్రత్యేక కార్యాచరణ ఉందా ?

ప్రిన్సిపాల్ : 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమై 3నెలలు పూర్తియింది. ఇప్పటివరకు 30శాతం పాఠాలు పూర్తయ్యాయి. వార్షిక పరీక్షలకు ఇంకా ఆరు నెలలు గడువు ఉంది. 10వ తరగతి



విద్యార్థులపై ఇప్పటి నుంచే ప్రత్యేక కార్యాచరణ, ప్రత్యేక దష్టి సారిస్తున్నాం.100 శాతం ఉత్తీర్ణత తోపాటు, జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఫలితాలు వచ్చేలా విద్యార్థులకు దిశా,నిర్దేశం చేస్తాం.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలపై ?

ప్రిన్సిపాల్ : మోడల్ స్కూల్‌లో విధులు నిర్వ హిస్తున్న ఉపాధ్యాయులకు ముఖ్యంగా రెండు సమ స్యలు వేధిస్తున్నాయి. 11 సంవత్సరాలుగా ఒకేచో ట ఉంచడం బదిలీలు లేవు. అలాగే వేతనాలు సకాలంలో అందడం లేదు. దీంతో వారి కుటుంబా లకు దూరంగా ఉండడం, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.

పేద విద్యార్థులకు ఆంగ్ల విద్యే.. 'విశ్వదీప్తి' ధ్యేయం

పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఎంకె సుదర్శనన్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మారుమూల గ్రామీణ ప్రాంతంలో నిరుపేద విద్యార్థులకు తక్కువ రాయితీ ఫీజులతో రీడింగ్, రైటింగ్, స్పీకింగ్‌లో ఆంగ్ల విద్య అందించడమే ధ్యే యంగా మండలంలోని కొయ్యూర్ విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఎంకె సుదర్శనన్ తె లిపారు. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం సం దర్భంగా సుదర్శనన్ నవతెలంగాణ ముఖాముఖితో ముచ్చటించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

విశ్వదీప్తి పాఠశాల ఆవిర్భావం.. ప్రత్యేకతలు ?

కరస్పాండెంట్ : విశ్వదీప్తి పాఠశాల 2016లో స్థాపించాం. పాఠశాల ప్రారంభంలో కేవలం 55 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం 276మంది విద్యార్థులు ఉన్నారు. వీరు 22 గ్రామాల నుంచి వస్తున్నారు.

పాఠశాలలో కల్చర్ పోగ్రామ్స్ నిర్వహణ ?

కరస్పాండెంట్ : పాఠశాలలో అన్ని రకాల కల్చర్, కోకల్చర్ పోగ్రామ్స్ నిర్వహిస్తున్నాం. కరాటే, టీచర్స్ ట్రైనింగ్, సైన్స్‌ఫేర్ తదితర కార్యక్రమాలు చేస్తున్నాం. 2018లో సైన్స్‌ఫేర్‌లో జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించాం.

చిన్నారులకు విద్య కోర్సులు, శిక్షణ ఎలా?


కరస్పాండెంట్ : పాఠశాలలో ఆంగ్ల విద్య బోధనతోపాటు విద్యార్థులకు రీడింగ్, రైటింగ్, స్పీకింగ్‌కు సముచిత స్థానం ఇస్తున్నాం. నవోదయ, గురుకులం, ఏకలవ్య, సైనిక్ ఆర్మీ తదితర కోచింగ్ సైతం ఇస్తున్నాం. ఇప్పటికే 200 మంది విద్యార్థులకు కోచింగ్ ఇస్తే అందులో 9మంది నవోదయ, 5మంది ఏకలవ్యకు, 20మంది గురుకులంలో సీట్లు సాధించారు.

పాఠశాలలోని ఉపాధ్యాయుల ప్రత్యేకత ?

కరస్పాండెంట్ : పాటశాలలో ఆంగ్లంలో బోధించే ఉపాధ్యాయులను అర్హులైన వారిని మాత్ర మే నియమించాం. వారి క్వాలిఫికేషన్స్ డిగ్రీ, టిటిసి, బిఈడి, డిఈడి కోర్సులు చేసిన వారు ఉన్నారు.

పాఠశాలలో మీ ప్రత్యేకత, విద్యార్హతలు ?

కరస్పాండెంట్ : 8 ఏండ్లుగా కొయ్యూర్ గ్రామంలో విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల నడిపిస్తున్నాం. రాయితీ ఫీజులతో పేద విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల బోధన అందిస్తున్నాం. కేరళ రాష్ట్రంతో కలిపి టీచింగ్ లో నాకు 23 సంవత్సరాలు, తెలంగాణలో 18 సంవత్సరాలు టీచింగ్ అనుభవం ఉంది. అలాగే 15 సంవత్స రాలుగా ప్రిన్స్‌పాల్ అనుభవం ఉంది. నా విద్యాభ్యాసం 1996లో ఎంఏ(ఫిలాసఫి, మహాత్మ గాంధీ యూనివర్సిటీ కేరళ), 1997 అడ్వాన్స్ లీడర్ సిప్ కలకత్తా, 1999లో బీఈడీ మహాత్మగాంధీ యూ నివర్సిటీ, 2002లో ఎంఫిల్, మహాత్మగాంధీ యూని వర్సిటీ, 2004లో ఎండీజీఎస్సి(సైకాలజీ) యూనివ ర్సిటీ క్యాంపస్ కేరళ. మొత్తం విద్యాభ్యాసం 20 రాష్టాల్లో పూర్తి చేయడం జరిగింది.



కరోనా కాలంలో ఎదుర్కొన్న సమస్యలు ?

కరస్పాండెంట్ : కరోనా కాలంలో పాఠశాల నడవక, ఫీజులు రాక నా భార్య వైస్ ప్రిన్స్‌పాల్ మేరీ వర్గీస్, పిల్లలు అని, అభి పస్తులున్నాం. రేషన్ బి య్యం తింటూ ప్రధాన రహదారి పక్కన ఫుట్ పాత్ పై డ్రైఫ్రుడ్స్ విక్రయించి కుటుంబాన్ని పోషించా.

నవతెలంగాణ ఎఫెక్ట్

ఏఆర్ కానిస్టేబుల్ పై రెవెన్యూ, పోలీసుల ఆరా...

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం గుట్టపై ఉన్న ప్రభుత్వ భూమిని కాజేసిన ఏఆర్ కానిస్టేబుల్‌పై బుధవారం రెవెన్యూ అధికారులు, పోలీసులు ఆరా తీశారు. నవతెలంగాణ పత్రికలో 'కబ్జాల ఘనుడు ఏఆర్ కానిస్టేబుల్' అనే కథనం ప్రచురితమైంది. కాగా రెవెన్యూ పోలిస్ అధికారులు స్పందించారు. ఇంటెలిజెన్స్ పోలీసులు ఎస్‌బి పోలీసులు, సివిల్ పోలీసులు, రెవెన్యూ అధికారులు కబ్జాపై ఆరా తీశారు. తహసీల్దార్ సత్యనారాయణ స్వామి ఎమ్మార్ఐ దేవేందర్, ఆర్ఐ రహమత్ పాషా, సర్వేయర్ నిరంజన్ భూమి వద్దకు వెళ్లి పరిశీలించారు. ప్రభుత్వ భూమి కబ్జా చేసింది నిజమేనన్నారు. కాజేసిన ప్రభుత్వ భూమిని స్వాదీనం చేసుకుంటామన్నారు. దీనికి సంబం ధించిన నివేదిక జిల్లా కలెక్టర్‌కు పంపిస్తున్నామని తాహసీల్దార్ తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే.....

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లాస్థాయి 2024-25 విద్యా సంవత్సరానికి మం డలం నుంచి నలుగురు ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక అయ్యారు. మండలంలోని కొయ్యూర్ గ్రామంలో విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్స్ పాల్ అండ్ కరస్పాండెంట్ ఎంకె సుదర్శనన్, దబ్బగట్టు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గజాడి మహేష్, తాడిచెర్ల హైస్కూల్ ఉపాధ్యాయుడు శివలింగం, రుద్రారం గ్రామంలోని విజ్ఞానజ్యోతి ప్రయివేటు పాఠశాల కరస్పాండెంట్ బి.రాజబాబు తదితరులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

చలివాగుపై బ్రిడ్జి పునర్ ప్రారంభం

- ఎమ్మెల్యే జీఎస్సార్, కలెక్టర్

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల రాఘవరెడ్డిపేట చలివాగుపై ఉన్న బ్రిడ్జిని బుధవారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పునర్ ప్రారంభించి మండల ప్రజలకు బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత సంవత్సరం జులైలో కురి సిన భారీ వర్షాలకు రెండు పిల్లర్లు కూలిపోయి బ్రిడ్జి పై నుండి రాకపోకలు పూర్తిగా స్తంభించాయని, వాఘవతలి గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందు లను చూసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసు కెళ్లి రూ.4 కోట్ల 70 లక్షలు మంజూరు చేయిం చామని, బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేసి అందు బాటులోకి తీసుకొచ్చిన శ్రీ వెంకటేశ్వర కన్‌స్ట్రక్షన్ కంపెనీకి ధన్యవాదాలు తెలిపారు.






పేద ప్రజలకు వరం కళ్యాణ లక్ష్మీ

పేదలకు, కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకం వరం లాంటిదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల లోని 15 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.15లక్షల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబా రక్ చెక్కులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ రానున్న రోజుల్లో పేదల అభివృద్ధికి మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెడతామని అన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ వెం కటేశ్వర్లు, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ అనిత, మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, ఎస్ విసి కాంట్రాక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు సదానందం, సంపత్, గట్టయ్య, దాసరి కుమారస్వామి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.


శాంతియుతంగా వినాయక చవితి జరుపుకోవాలి : డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ-మహాదేవపూర్

శాంతియుంతంగా వినాయక చవితిని జరుపుకోవాలని కాటారం డీఎస్పీ జి రామ్మోహన్ రెడ్డి సూచించారు. రాబోవు వినాయకచవితిని పురస్కరించుకొని మహాదేవపూర్ మండలం, మండల పరిధి గ్రామాల్లో వినాయక విగ్రహ కమిటీలు, ఆర్గనైజేషన్లు, యూత్ కమిటీలతో బుధవారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు ఎస్సై కే పవన్‌కుమార్‌తో కలిసి డీఎస్పీ పాల్గొని మాట్లాడారు. అందరూ విధిగా సంబంధిత వెబ్ సైట్‌లో విగ్రహం ఎత్తు, నిమజ్జనం సమయం, తేదీ, ప్రదేశం ఇతర వివరాలు పొందుపరచాలని అన్నారు. డీజేలకు పర్మిషన్ లేదని, మైకులు లేదా బ్యాండులు పెట్టదల్చుకుంటే అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎటువంట సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు

పద్మశాలి కమ్యూనిటీ భవన నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలంలోని కొంపల్లి గ్రామంలో భగుమహర్షి పద్మశాలి సొసైటీ సంఘం భవనం నిర్మాణం కోసం కృషి చేయాలని భగు మహర్షి పద్మ శాలి సొసైటీ సంఘం అధ్యక్షుడు వంగ కుమారస్వామి కోరారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును కలిసి విన్నవించారు. కొంపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాలు ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, ఇందుకు నిధులు కేటా యించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కోలిపాక ప్రసాద్, కోశాధికారి వంగ నర్సయ్య, ఉపాధ్యక్షులు వంగ తిరుపతి, గౌరవ అధ్యక్షులు వంగ ముత్తిలింగం, అవంచ సదానందం, వెల్దండి శ్రీహరి, సాంబయ్య శ్రీనివాస్, సత్యం, రవి, తదితరులు పాల్గొన్నారు




శామ్యూల్ సేవలు అభినందనీయం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రణాళిక శాఖకు వన్నె తెచ్చిన వ్యక్తి కొంగర శామ్యూల్ అని, ఆయన సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు. హాలులో ఉప సంచాలకులుగా పదోన్నతి పొంది యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్లిన కొంగర శామ్యూల్ ఆత్మీయ అభినందన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తనకు అప్పగించిన విధులు నిర్వహణలో అంకితభావం ప్రదర్శించారని అన్నారు. ఉద్యోగికి పదోన్నతులు, బదిలీలు సర్వ సాధారణమని వెళ్లిన చోట కూడా మన్ననలు పొందాలని సూచించారు. అనంతరం మెమెంటోలు, శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం శామ్యూల్ మాట్లాడుతూ విధుల నిర్వహణలో ఉద్యోగికి తగ్గింపు, సిబ్బందితో భేషజాలకు వెళ్లకుండా సేవాదృక్పథంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విజయలక్ష్మి, టీజీవో కార్యదర్శి సంజీవరావు, వైస్ ప్రెసిడెంట్ అవినాష్, మాజీ కార్యదర్శి ఆంజనేయులు, టీఎన్జీవో అధ్యక్షుడు రవి, నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కేటీపీపీలో ముగిసిన ధ్యాన శిక్షణాశిబిరం



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు కేటీపీపీ ఆవర ణలో మూడు రోజులపాటు నిర్వహించిన ధ్యాన శిక్షణాశిబిరం బుధవారం ముగి సింది.ఈ సందర్భంగా సీఈ సిద్దయ్య మాట్లాడుతూ ఉద్యోగులకు ఒత్తిడిలేని ఆనందమయ ఆరోగ్య జీవితం గడపటానికి ధ్యానం ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీ రమణ, కేటిపిపి హార్ట్‌ఫుల్‌నెస్ టీం సభ్యులు మాధవి, పడమటి నరేష్, ఉద్యోగులు, కార్మికులు, ఆర్టిజన్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
జనగామ
గురువారం | సెప్టెంబర్ 05, 2024 | www.navatelangana.com

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని గ్రామాలకు చెందిన 81 లబ్ధిదారులకు 81, లక్షల తొమ్మిది వేల 390లు విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులు వ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం దశలవారీగా ఒక్కొక్క పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ప్రజలు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు ఎవరు నమ్మొద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ స్థానిక తహసిల్దార్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం దాడికి కాంగ్రెస్‌కు సంబంధం లేదు



నవతెలంగాణ-పాలకుర్తి

గులాబీ గుండాలే ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని కాంగ్రెస్ పార్టీ దాడి చేసిందని ప్రచారం చేసుకోవడాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ఖండించారు. బుధవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో సహాయకచర్యలు చేపట్టే క్రమంలో గులాబీ పార్టీలోని ఓ గుంపు దాడి చేసిందని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు వర్గానికి చెందిన కార్యకర్తలతో మరొక వర్గం ఘర్షణకు దిగిందని, విషయం తెలుసుకోకుండా కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడం దిగజారుడు బురద రాజకీయానికి నిదర్శనం అన్నారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, నీరటి చంద్రయ్య, బండపెల్లి వెంకన్న, బత్తిని అశోక్ గౌడ్, బొగ్గరపు శ్రీనివాస్, గాయాల రవి, గడ్డం బాబు, ధరావత్ రమేష్ నాయక్, పెనుగొండ రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదానం



నవతెలంగాణ-లింగాలఘణపురం

వాసవి క్లబ్ ఆఫ్ లింగాల ఘణపురం ఆధ్వర్యంలో బుధవారం ఏకశిలా డిగ్రీ కాలేజ్ జనగామలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసి గుప్త జయంతి వారోత్సవాల్లో సందర్భంగా మెగా రక్తదాన శిబిర కార్యక్రమంతో పాటు, ఉమెన్స్ ఎంపర్‌మెంట్ కార్యక్రమంపై కూడా అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ శిబిరంలో 60యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ వెంకటేశ్వరు లింగాల గణపురం అధ్యక్షులు దారం అశోక్, ప్రధాన కార్యదర్శి మెతుకు అనంత రాములు, కోశాధికారి బెల్దే శ్రీధర్, గోడిశాల శివరామకృష్ణ, వాసవి క్లబ్ సభ్యులు దేవుని రమణ, బేలిదే శీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గండిరామారం నుంచి కుడి కాల్వ గేట్‌వాల్ ద్వారా చెరువుల ను నింపడంలో ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటానికి బుధవారం చిల్పూర్ గుట్ట దేవస్థాన మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రావు మాటాడుతూ గత 25రోజుల క్రితం రైతులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసిసాగునీరు అందించే ప్రయత్నం చేయాలని విన్నవించగా ఇరిగేషన్‌శాఖ అధికారులతో చర్చించి ప్రత్యేక చొరవతో కుడికాలువ నీటిని విడుదల చేయించి, బ్రింకల చెరువు, వెంకటాద్రి చెరువు, చింతలచెరువు, ఊర చెరువు, ముసర్లకుంట చెరువు, క్రిష్టాజి గూడెం పెద్ద చెరువు, చిల్పూర్ పెద్ద చెరువులను నింపడంపై రైతులు హర్షంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేష్, దుర్గ ప్రసాద్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర నాగరాజు, బొట్టు చేరాలు, సునీల్, జక్కుల రాజయ్య దార రాజు, జీడి ఆనందం, రత్నాకర్ రెడ్డి, సంపత్, రాజు, మల్లేష్, కోటి, వెంకన్నలు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్, గోరక్షక సంఘాలను నిషేధించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

ఆర్‌ఎస్‌ఎస్, గోరక్షక సంఘాలను నిషేధించి ఆయా సంఘాల నిర్వా హకులపై నిషేదం విధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్క ర్ వాది బొట్టు శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం శ్రీధర్ మాట్లా డుతూ ఈనెల 3న ఢిల్లీ, ఆగ్రా రహదారిపై గోరక్షక మోకలు తీవ్రవా దులు కారును వెంబడించి 30 కిలోమీటర్లు ఇంటర్మీడియట్ చదివే విద్యార్థి పర్సన్ కారును వెంబడించి కాల్పులు జరపడం బాధాకరమన్నారు. ఈ కార్యక్ర మంలో వల్లెపురాజు, సందీప్, లక్ష్మణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి కూలిన ఇల్లు

నవతెలంగాణ-నర్మెట్ట

మచ్చు పహాడ్ గ్రామంలోగత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షానికి ఎస్సీ కుటుంబానికి చెందిన కొంపెల్లి మురళి నివసిస్తున్న ఇల్లు బుధవారం కూలిపోయింది. కాంగ్రెస్ రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు పరిధుల యాదయ్య. సందర్శించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, రమేష్, కొమురెల్లి, అంజయ్య, లక్ష్మయ్య అంబేద్కర్, వీరాస్వామి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 11లోపు ఫిర్యాదులు అందించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈనెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు తపాలా పోస్టల్ సర్వీసెస్ సంబంధిత విషయాలపై 47వ డాక్ అదాలత్ ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేపడుతున్నందున ఫిర్యాదుదారులు ఈనెల 11లోపు దరఖాస్తు చేసుకోవాలనిగా హైదరాబాద్ రీజియన్ పోస్టుమాస్టర్ అసిస్టెంట్ డైరెక్టర్ కే. శ్రీకాంత్ తెలిపారు. పోస్టల్ సర్వీసుల కు సంబంధించిన తమ ఫిర్యాదులను 47వ డాక్ అదాలత్ అని పోస్టల్ ఎన్వలప్ కవర్ పైన రాస్తూ, కే శ్రీకాంత్, సహాయ సంచాలకులు, పోస్టు మాస్టర్ జనరల్, హైదరాబాద్ రీజియన్, హైదరాబాద్-500001. చిరునామాకు పంపించాలని తెలియజేశారు.

మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-బచన్నపేట

మండలంలోని గంగాపురంలో బంధారం భాస్కర్ అనారోగ్యం తో మర ణించగా మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నర్సిం హులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకుర్తి : మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన అనపర్తి రమేష్ మతి చెందడంతో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కోలా వేణు ఆధ్వర్యంలో నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రమేష్‌మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో గోనె కుమార్, అనపర్తి సోమయ్య, అనపర్తి శ్రీకాంత్, అనపర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ ఎంపీడీఓగా విజయశ్రీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నూతన ఎంపీడీఓగా విజయశ్రీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సీహెచ్. రమేష్, పంచాయితీ కార్యదర్శులు చుక్క లింగయ్య, సత్యనారాయణ, శ్రీకాంత్, వెంకట రమణ, సంతోష్, సురేందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపు స్లాట్ బుకింగ్ చేసుకోవాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

దివ్యాంగులు సదరంక్యాంపులో పాల్గొనేందుకు మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎస్.వసంత బుధవారం తెలిపారు. సదరం క్యాంపులో మీసేవ ద్వారా స్లాట్‌బుకింగ్ చేసుకునే వారికి రెన్యువల్స్ 65 ఉన్నాయన్నారు. ఈనెల 17,19,24,26 తేదీల్లో ఆర్థోపెడిక్ 40 ఉన్నాయని, అలాగే ఈనెల 20న దృష్టిలోపంకు సంబంధించి రెన్యువల్పు 5ఉన్నాయని, అదేవిధంగా 27న వినికిడి లోపంతో ఉన్నవారికి 20 ఉన్నట్లు తెలిపారు. రెన్యువల్ చేసుకునే వికలాంగులకు 6న శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మీసేవలో సదరం స్లాట్ బుకింగ్ అందుబాటులో ఉంటుందన్నారు. వికలాంగులు కొత్తవారికి మీ- సేవలో స్లాట్‌బుకింగ్ నిరంతర ప్రక్రియని, అందుబాటులో ఉన్న మీ-సేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ ప్రతిరోజు ఉంటుందన్నారు. ఈనెల 10,12,17,19,24,26 తేదీలలో ఆర్థోపెటిక్ కొత్తవారు 420కి, అదేవిధంగా ఈనెల 20న దృష్టిలోపం ఉన్నవారు 35మంది, 27వ తేదీన వినికిడి లోపం ఉన్నవారు 40 మంది, మొత్తం 495 మంది దివ్యాంగులు కొత్తవారు, వెయిటింగ్ లిస్టులో ఉన్నవారు మీసేవ ద్వారా సదరం స్లాట్ బుక్ అయిన అనంతరం వారి మొబైల్ కు మెసేజ్ వస్తుందని ఆయా తేదీలలో సదరం క్యాంపు జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, జనగామలో హాజరు కావాలని కోరారు.

బమ్మెర పర్యాటక పనులు డిసెంబర్‌లోపు పూర్తి చేయాలి





సోమనాథుడి ఆడిటోరియం, కళ్యాణ మండపాలను స్వాధీనం చేసుకోవాలి

పెండింగ్ పర్యాటక పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలి

జనగామలో స్వాగత తోరణాలను ఏర్పాటు చేయాలి

పర్యాటక పనులను పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

నవతెలంగాణ-పాలకుర్తి

టూరిజం ప్యాకేజీ లో పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేస్తున్న బమ్మెర స్మారక మందిర నిర్మాణ పనులను డిసెంబర్ వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో గల బమ్మెర స్మారక మందిరంలో పర్యాటక పనులపై ప్రభుత్వ మాజీ సలహాదారు, ఇంటాక్ చైర్మన్ బి.పాపారావు, డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారావుతో కలిసి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పర్యాటక పనుల్లోని పోతన స్మారకమందిర పనులను పరిశీలించారు. అనంతరం వల్మిడీలో గల సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణ పనులతో పాటు పాలకుర్తి లో గల సోమనాథుడి ఆడిటోరియం, కళ్యాణ మండపాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని అన్నారు. సందర్శకుల కోసం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు టూరిజం ప్యాకేజీ లో పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. పోతనమాత్యుడు పుట్టిన బమ్మెరగ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు పోతన మ్యూజియం, అక్షరాభ్యాస కేంద్రం, పోతన వ్యవసాయ భావితోపాటు ఆలయాన్ని అన్నిరంగాల్లో త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

పాలకుర్తిలో గల సోమనాథుడి ఆడిటోరి యంతో పాటు కళ్యాణ మండప పనులు పూర్తిచేసి స్వాధీనం చేసుకోవాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. పర్యాటక పనులను స్వాధీనం చే సుకొని ఆదాయ వనరుల సమీకరణకు దృష్టి పెట్టాలని సూచించారు. ఔట్సోర్సింగ్ పద్ధతిలో వల్మిడీ ఆలయంలో అర్చకులను నియమించేందుకు కృషిచేస్తామని తెలిపారు. టూరిజం ప్యాకేజీలో చేపట్టిన పర్యాటక పనులతో ఆలయాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోమనాథుడి ఆడిటోరి యంలో స్త్రీశక్తిలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వ్యాపారాలను ప్రారంభించేం దుకు దృష్టి పెట్టాలని సూచించారు. చారిత్రాత్మక నేపథ్యం గల పాలకుర్తి, బమ్మెర, వల్మిడి ప్రాంతాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చెందడంతోపాటు ఈప్రాంత చరిత్రను ప్రపంచానికి, భావితరాలకు అందించే విధంగా దృష్టిపెట్టాలని దిశా నిర్దేశం చేశారు. జనగామ జిల్లాలో ప్రవేశించే ప్రజలకు స్వాగతం పలికేందుకు జనగామ నలుదిక్కుల ప్రజలను ఆకర్షించే విధంగా స్వాగతతోరణాలను ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఈఈ హుస్సేన్, ఐబి ఈఈ ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తీగారం మాజీసర్పంచ్ పోగు శ్రీనివాస్, తహసిల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీవో ఏ రాములు, ఐబిఏఈ సమంత్, ఆర్ఐ రాకేష్, అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ, కాంట్రాక్టర్ నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు యుగేందర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

నీరు నిలవకుండా రోడ్లు మరమతు చేయించాలి

- **విష జ్వరాల నుంచి ప్రజలను కాపాడాలి**
- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు**



నవతెలంగాణ-జనగామ

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు గుంతలు పడి నీళ్ళు నిలుస్తున్నాయని, రోడ్లను మరమ్మత్తులు చేయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్రంలో కుమ్మరికుంట్ల దాసు అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో రాపర్తి రాజు పాల్గొని మాట్లాడారు. రోడ్లను రిపేరు చేసి నీరు నిలవకుండా చూడాలని ప్రజలను విష జ్వరాలనుంచి కాపాడాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నాటి నైజాంకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం ఆనాడు జరిగిన సాయు ధ పోరాటంలో ఎంతోమంది పోరాట యోధులు అమరులయ్యారుని ఆ అమరులను స్మరిస్తూ ఈనెల 1 నుండి 15 వరకు అనేకరూపాల్లో అనేక కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా జరుగుతాయని వీటిని జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. 17న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రఘునాథపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అంగడి బజార్లో నిరసన కార్యక్రమం చేసి వెంటనే రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాలని లేని పక్షంలో పెద్దఎత్తున ప్రజలను సేకరించి ఆందోళన చేపడుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందునాయక్, పొదల నాగరాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, కడారి ఆంజనేయులు, సాగ సాంబరాజు, ఎర్ర బిక్షపతి, కడారి యాదగిరి, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి నీటిశుద్ధి యంత్రం, ఏసీ వితరణ



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆపరేషన్ థియేటర్లో 61 వేల 500 వందల విలువగల ఏసీతోపాటు రూ.45వేలు విలువగల పరికరాల శుద్ధికరణ యంత్రం, రూ.11వేల నీటిశుద్ధి యంత్రాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు చీఫ్ ఎగ్జిక్యూటివ్ సరిత, మేనేజర్ విజయ్, కో-ఆర్డినేటర్ కస్పా రెడ్డి, లూయిస్ రెడ్డి, సోషల్ వర్కర్ సురేష్, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రసన్న కృష్ణ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్, యూపీఎస్‌లను రద్దు చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టం చేకూర్చే విధంగా ప్రవేశపెట్టిన సిపిఎస్, యుపిఎస్‌లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పిఆర్‌టియు మండల అధ్యక్షు నిగా బైకానీ వెంకటయ్యను ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా వ ర్లకొండ శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులుగా బి.సూర్యప్రకాష్ రెడ్డి, మహిళ ఉపాధ్యక్షురాలుగా బొలిశెట్టి ప్రవీణ, ఉపాధ్యక్షులుగా ఆర్.క్రాంతి కుమార్, కార్యదర్శిగా ఎ.ఝాన్సీరాణి, రావుల మనోహర్‌లను ఎన్నుకున్నారు. తీగల శ్రీ నివాసరావు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కె.సోమయ్య, టి.మల్లయ్య, టి.నిర్మలశైలజ, రవీందర్, రామానుజం, నవీద్ నజీమ, రోజా రాణి, ఏకాంబ్రం, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, సరిత,రాజేంద్రప్రసాద్,నర్సింహస్వామి,శ్రీనివాస్, రమేష్, నర్సింహామూర్తి, రవి,తిరుమల దేవి, లీల రాణి, హరిప్రియ, అన్నపూర్ణ, అమరలింగేశ్వరి, భగవాన్ రెడ్డి, గోపాల్, రణధీర్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సజావుగా నిర్వహించాలి

- **మిలాద్-ఉన్-నబీ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి**
- **జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్**



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణతో ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం శాంతి కమిటీ సభ్యులతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం కార్యక్రమాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 7న వినాయక చవితిని పురస్కరించుకొని జిల్లాలో మొత్తం 1200 గణేష్ ప్రతిమల నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలని, ఈ 9 రోజులు షిఫ్టుల వారీగా పని సమయాలను కేటాయించాలని మునిసిపల్ కమిషనర్‌కు సూచించారు. నిమజ్జనం రోజు మద్యం దుకాణాలు తెరవరాదని, అమ్మకాలు చేపట్టరాదని, నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారికి సూచించారు. నిమజ్జనంలో పాల్గొనే గజ ఈతగాళ్లకు ఒకే రకమైన టీ-షర్టులను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారికి సూచించారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు.

గణేష్ ఉత్సవాల నిర్వహణ కోసం విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పోలీస్, ఉచిత విద్యుత్ కోసం విద్యుత్ శాఖల ముందస్తు అనుమతులు పొందాలన్నారు. నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఈ రెండు పండుగలను మంచిగా, కలిసిమెలిసి, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులను విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని, వాటిని ప్రోత్సహించాలని సూచించారు. వినాయక ఉత్సవాల భద్రతకు సంబంధించి, పోలీసు, మునిసిపల్, అగ్ని మాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, తదితర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తూ, ఉత్సవకమిటీ సభ్యులు, ముస్లిం శాంతి కమిటీ సభ్యుల సహకారాలతో శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం, మిలాద్-ఉన్-నబీ పండుగలను సజావుగా జరుపుకునేలా చూడాలని తెలిపారు.

ఈ సమన్వయ సమావేశంలో జనగామ, వర్ధన్నపేట, ఘనపూర్ స్టేషన్ ఏసీపీలు పార్థసారధి, నర్సయ్య, భీమ శర్మ, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీపీఓ స్వరూప, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బస్సు ప్రమాద కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వావిలాల వద్ద బస్సును లారీ ఢీకొనడంతో మతి చెందిన నసీమా కుటుంబానికి బుధవారం మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ బస్సు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలతోపాటు గాయపడిన కుటుంబాలకు ప్రభు త్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఇటీవలే కు రిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, నాయకులు ఎడవల్లి పురుషోత్తం, మేడిద రజిత సమ్మిరెడ్డి, కడుదుల కర్ణాకర్‌రెడ్డి, ఎండి సర్వర్‌ఖాన్, కటారి పాపారావు, వే ణురావు, బానోతు యాకూబ్, లా కావత్ నాగరాజు, పొన్నం యాకయ్య వాసు, సోమన్న, శ్రీను, వెంకన్న మల్లేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం కు చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త బొమ్మెరబోయి యాదగిరి అనారోగ్యానికి గురై మృతి చెంద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్ పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నియోజకవర్గంలో ఎంపీ, ఎమ్మెల్యేల పర్యవేక్షణ కరువు

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

నియోజకవర్గ పరిధిలో మంజూరైన పనులకే అతీ గతీ లేదని, కొత్త పనులు దేవుడెరుగు.. గాక.. ఓ వైపు గ్రామాల్లో విషజ్వరాలు, మరోవైపు వరుసగా వర్షాలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తుంటే...అస్సలు నియోజక ప్రజల పక్షాన ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పర్యవేక్షణ కరువైందని మాజీ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య ధ్వజమెత్తారు. బుధవారం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించారు. అలాగే మండల కేంద్రంలో బ్యాంకులను సందర్శించారు. రైతు రుణమాఫీ విడుదల ప్రక్రియపై బ్యాంకు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఎదుట బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట విలేకరులతో మాట్లాడారు. రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిరూపించుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు బ్యాంకులకు అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. రైతు రుణమాఫీ రూ. 31 వేల కోట్ల అంచనా వేసి, రూ. 26 వేల కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టి, రూ.17 వేల కోట్లు మాత్రమే విడుదల చేశామని, రైతులకు ఖాతాల్లో మాత్రం రూ. 75వందల కోట్లు మాత్రమేనని జమ అయిందని మంత్రులు పొంతనలేని మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతుల కోసం రుణమాఫీతో సహా, రైతు భరోసాను కూడా వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో విష జ్వరాలతో ప్రజలు తీవ్ర అవస్థల్లో ఉన్నారని, మండలంలో థానేదార్ పల్లి గ్రామంలోని రెండు ఇండ్లు కూలిపోయాయని, కనీసం అటుగా చూసిన నాథుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేకపోవడం వల్లే... వరదల వల్ల నష్టం జరిగిందని అన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, అశోక్, చింత శ్రీనివాస్, గుర్రం శంకర్, రంజిత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గార్ల



మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన అనారోగ్యానికి గురైన బాధితులు వంగూరి వీరభద్రంకు రూ.23000, కోటగిరి సుగుణాకు రూ.43500 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ద్వారా మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. సీపీఐ(ఎం) అధ్వర్యంలో పినిరెడ్డిగూడెం గ్రామంలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగ మణి, చింత ఎల్లయ్య, బొబ్బా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి, సహకరించిన సీపీఐ(ఎం) నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఖమ్మం జిల్లా నాయకులు చింత కొండల్‌రావు, సీపీఐ(ఎం), ఐద్వా, డీవైఎఫ్ఐ, రెడ్ స్టార్ యూత్ కమిటీ సభ్యులు వి.కొండయ్య, కె బాల, జి సీతారాం, బినరేష్, టి నవీన్, బద్రి, వి నాగేష్, వి రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

ముంపు బాధితులకు మనోధైర్యం నింపాలి : జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

నవతెలంగాణ -మరిపెడ

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు సహాయక చర్యలు అందించాలని, ముంపు బాధితులకు మనో ధైర్యాన్ని కల్పించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం మరిపెడ మండలం పురుషోత్తమయగూడెం, బాల్ని ధర్మారం, సీతారాం తండ, ఉల్లేపల్లి గ్రామాలలో ఆయన పర్యటించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బాలిని ధర్మారంలో (30) కుటుంబాల గృహాలను సందర్శించారు. జరుగుతున్నసహాయక చ



ర్యలు, ఇంటింటి సర్వే పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం, వైద్యం, అంత ర్గత రోడ్ల మరమ్మత్తులు, బాధితులకు నిత్య వసర సరుకుల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీతారరాంతండాలో పరిశుభ్రత, వైద్య శిబిరాల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాధితులకు అందుతున్న సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉల్లేపల్లి గ్రామంలో చేపడు తున్న సర్వే, బాధితులకు సేవలను వేగంగా అందించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారి శుధ్యం, సానిటేషన్, వైద్య శిబిరాలు, రహదారుల మరమ్మ త్తులు, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటమన్నారు. ఆయనవెంట రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, డీఆర్‌డీఓ పీడీ మధుసూదన రాజు, డీసీఓ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ నర్మదా, వ్యవసాయశాఖ అధికారిని విజయనిర్మల, తహసీ ల్దార్ సైదులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే మురళినాయక్





నవతెలంగాణ- ఇనుగుర్తి

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా మండలంలోని వివిధ గ్రామాలలో రోడ్లు, చెరువు ఆయకట్టలు ధ్వంసం కావడంతో పంట పొలాలు నేలమట్టమయ్యాయి. మండల కేంద్రం మీదుగా లాలుతండాకు వెళ్లే వంతెన పైనుండి నీరు పోవడంతో వరద తాకిడికి కోతకు గురైంది. చిన్ననాగారంలోని ఎర్రకుంట గండిపడటంతో రైతులకు భారీ నష్టం కలిగింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ బుధవారం సంఘటన ప్రాంతాలను సందర్శించి మాట్లాడారు. జిల్లాలో వరదల కారణంగా పంట భూములు, ఇండ్లు, రోడ్లు, చెరువు కట్టలు ఇతర విపత్తులు సంభవించాయన్నారు. పంటలు నష్టపోయిన రైతులు ఆందోళన చెందొద్దని అన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా రూ.10 వేలు మంజూరు చేస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం అధికారులకు చరవాణి ద్వారా గుంటి చెరువు వంతెనను మరమ్మత్తులు చేసే ప్రక్రియను త్వరగా ప్రారంభించి రైతులకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని ఆదేశించారు. పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

కేసముద్రం రూరల్: కేసముద్రం మండల కేంద్రంలోని కే సముద్రం స్టేషన్, సర్వాపురం, ఉప్పరపల్లి, ఇంట్టికన్నే, వెంకటగిరి గ్రామాల్లో భారీ వర్షానికి చెరువు కట్ట తెగిపోయిన విషయం విధితమే. వరద నీటి కారణంలో వందల ఎకరాల పంటలు నీట మునిగాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ఆయా గ్రామాల ను సందర్శించి రైతులకు ఆదుకుంటామని భరోసా కల్పించారు. సర్వాపురం చెరువు కట్ట తెగి ముంపునకు గురైన సర్వాపురం తండావాసులను కలిసి నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. ఉప్పరపల్లి గ్రామం ఊర చెరువు గండిస్థలాన్ని పరిశీలించారు. చెరువు ఆయకట్టు నష్టపోగా పరిహారం అందిస్తామని అన్నారు. ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. ఇండ్లలోకి నీరు వచ్చిన ప్రతి ఇంటికి ప్రాథమిక సర్వే చేయించి ఆర్థికసాయం మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇంట్టికన్నె చెరువు వరద వాధిత రైతులకు ఎకరానికి రూ. 10వేలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. వరద బాధిత కుటుంబాలను ఆదుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూగులోతు దస్రునాయక్ , బండారు దయాకర్, బండారు వెంకన్న, ముదిగిరి సాంబయ్య, చిలువేరు సమ్మయ్య గౌడ్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఇంటికన్నె వద్ద రైల్వే ట్రాక్‌పై ట్రయల్ రన్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్య ధ్వంసంమైన రైల్వే ట్రాక్‌పై ట్రయల్ రన్ చేశారు. రాత్రనక పగలనకా అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి కేసముద్రం ఇంటికన్నె మార్గంలోని రైల్వే ట్రాక్ పూర్తిగా ధ్వంసం మైన సంగతి విధితమే. దీంతో రైలు రాకపోకలను యధావిధిగా కొనసాగించేందుకు హుటాహుటిన రంగంలోకి దిగిన రైల్వే అధికారులు మరమ్మత్తు పనులలో నిమగ్నమై మూడు రోజులుగా పనులు కొనసాగాయి. పనులు పూర్తికాలేదని మరో రెండు రోజులు పట్టే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తెలిపారు. కానీ 15 నుండి 20 కోట్ల మధ్యలో భారీ నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. పనులు తొందరగానే పూర్తి చేసి రైలు రాకపోకలు కొనసాగిస్తామని రంగంలో దిగిన రైల్వే అధికారులు మరమ్మతులో నిమగ్నమయ్యారు. పనులు పూర్తి చేసి ట్రైన్ రాకపోకలు కొనసాగిస్తారని రైల్వే అధికారులు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం రైల్వే అధికారులు ఎక్కువమంది కార్మికులతో త్వరితగతిన ఇంటికన్నె రైల్వే వద్ద ట్రాక్ పై ట్రయల్ రన్ చేశారు. మరో రెండు , మూడు రోజుల్లో రైళ్ల రాకపోకలు నడుస్తాయని తెలిపారు.

సంక్షిప్త వార్తలు...

పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డీఎంహెచ్ఓ

పెద్దవంగర : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్ అన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని తహసీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్‌తో కలిసి బుధవారం సందర్శించారు. పలు రికార్డులు తనిఖీ చేసి, విష జ్వరాల పట్ల ఆరా తీసీ, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్లల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. వైద్య సిబ్బంది అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పెద్దవంగర పల్లె దవాఖానా వైద్యాధికారి మహిపాల్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఏఎన్ఎం హరిత, హెల్త్ అసిస్టెంట్ హేమా నాయక్ పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారుల్ని నియమించాలి : ఆర్డీఓ

మహబూబాబాద్ : భారీ వర్షాల మూలంగా మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో జరిగిన నష్టాన్ని గుర్తించేందుకు, పనులు చేపట్టుటకు వార్డుల వారీగా ప్రత్యేక అధికారులను నియమించాలని ఆర్డీవో అలివేలు ఆదేశించారు బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో పాలక మండలి తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, పైపులైన్లు, విద్యుత్ స్తంభాలు శిధిలమైన ఇండ్లను గుర్తించి అంచనా వేయాలని అన్నారు. ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టేందుకు కార్యచరణ రూపొందించాలని అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్ మేనేజర్ శ్రీధర్, టీపీఎస్ ప్రవీణ్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

పాఠశాలలను ఐటీడీఏ పీవో తనిఖీ

గూడూరు : మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ బాలుర బాలికల పాఠశాలలతో పాటు దామరవంచ గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాలను ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. భారీ వర్షాల కారణంతో విద్యార్థులకు అసౌకర్యాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయనవెంట మహబూబాబాద్ డీడీ హేమ నాయక్, ఏటీడీవో భాస్కర్, దామరవంచ ప్రిన్సిపాల్ హేమంత్ నాయక్, పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు... ఇద్దరికి తీవ్ర గాయాలు

దంతాలపల్లి : కారు, బైక్ ఢీకొనగా ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బొడ్లాడ గ్రామానికి చెందిన జి సంజయ్, పొట్ట కార్ల వంశీ దంతాలపల్లి నుంచి పనులు ముగించుకొని తిరిగి బొడ్డులోడ గ్రామానికి వెళుతున్నారు. ఈ క్రమంలో తొర్రూర్ నుంచి దంతాలపల్లి వైపుకి వెళుతున్న కారు రోడ్డుపై ఉన్న గుంతలను తప్పించబోయి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానికులు, కుటుంబ సభ్యులు తొర్రూర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వారు తెలిపారు.

చెరువు కట్టల పటిష్టతకు నిరంతర కృషి

నీటిపారుదల శాఖ ఏఈ శ్రీనివాసరావు

తొర్రూర్ రూరల్ : చెరువు కట్టెల పటిష్టత నిరంతరం కృషి చేస్తున్నామని నీటిపారుదల శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని వెలికట్ట గ్రామ ఊర చెరువు కరకట్ట ప్రమాదకరంగా మారింది. స్థానికుల సూచన మేరకు ఇరిగేషన్‌శాఖ సిబ్బంది బుధవారం చెరువు కరకట్ట మరమ్మతు కార్యక్రమం చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల చెరువుల కరకట్టలు ప్రమాదం అంచున ఉన్నాయని, వాటి బలోపేతానికి కృషి చేస్తున్నామని ఏఈ తెలిపారు. చెరువులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ నారాయణ, పంచాయతీ కార్యదర్శి కోల ప్రభు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు,ఓబీసి మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, నాయకులు కొమ్ము సోమన్న,కొమ్ము ప్రభాకర్, కొమ్ము కృష్ణ, మల్లేష్, వీఆర్ఏ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కూలిన ఇండ్ల వివరాలు సేకరణ : తహసీల్దార్

పెద్దవంగర: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లోని ఇళ్లు కూలిపోయాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో కూలిన ఇళ్ల వివరాలను సేకరిస్తున్నట్లు బుధవారం తహసీల్దార్ వీరగంటి మహేందర్ తెలిపారు. కూలిన ఇళ్ల వివరాల సేకరణ కోసం మండలంలో ఆరు టీంలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ చెప్పారు. ఈ కమిటీలో రెవెన్యూ పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ సంయుక్తంగా మండలంలోని కూలిన ఇళ్ల వివరాలు సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సర్వే సెప్టెంబర్ 4, 5 తేదీల్లో కొనసాగుతుందన్నారు. బుధవారం నిర్వహించిన సర్వేలో 15 ఇళ్లు కూలిపోయినట్టు గుర్తించినట్లు తెలిపారు. ఇళ్లు కూలిన వారు వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గార్ల : ప్రస్తుతం భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా సూపరింటెండెంట్ వెంకట్రాములు అన్నారు. బుధవారం స్థానిక సిహెచ్‌సి హాస్పిటల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి, హాస్పిటల్ లో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, సూచించారు. అనంతరం వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీధర్, వైద్యులు హన్మంతరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

9నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని జిల్లా సూపరింటెండెంట్ వెంకట్రాములుకు స్థానిక హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులు వినతి పత్రం అందించారు. వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాల పోషణ భారంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు. మూడు నెలలలోపు వేతనాలు చెల్లించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, తదితరులు ఉన్నారు.

ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

గార్ల : వర్షాల నేపథ్యంలో ప్రజలు జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ నోడల్ వైద్య అధికారి డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్ అన్నారు. మండలంలోని కోట్యానాయక్ తండాలో ముల్కనూరు పిహెచ్‌సి అధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ మంగమ్మ, తహసీల్దార్ అజాద్ చంద్రశేఖర్, ఏఎస్ఐ సురేష్, డాక్టర్ అనిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువులను పరిశీలించిన అధికారులు

దంతాలపల్లి : ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులకు గండ్లు పడగా స్పందించిన అధికారులు బుధవారం మండలంలోని దాట్ల, ఆగం పేట, రామవరం ఆయా గ్రామాల్లో వర్షానికి గురై తెగిన చెరువు కట్టలను ఈఈ జి స్వామిరెడ్డి, డిఈ ఈబి వినయ్, ఏఈ టీ మౌనిక సంయుక్తంగా చెరువులను సందర్శించారు. ఎక్కడెక్కడ కోతలకు గురయ్యాయో ఆరా తీశారు. చెరువుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

మహబూబాబాద్ : మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఎదురుగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఐఎంఏ ఆధ్వర్యంలో వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బుధవారం స్థానిక ఐఎంఏ సభ్యుల ఆధ్వర్యంలో 30మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ నెహ్రూ రాథోడ్, డాక్టర్ రూపులాల్, డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

భారీ వర్షాలకు పాఠశాల వస్తువులు అస్తవ్యస్తం

దంతాలపల్లి : మండలంలోని దాట్ల గ్రామంలో నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో భారీగా వరద నీరు చేరి పుస్తకాలు, మధ్యాహ్న భోజన బియ్యం కంప్యూటర్స్, బ్యాటరీలు ఆఫీస్ ఫైల్స్ తడిసిపోగా పాఠశాల ప్రహరీ కూలిపోయింది. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి జి రాము, తహసీల్దార్ శ్రీలత బుధవారం పాఠశాలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రిష్ణయ్య, తదితరులు ఉన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి

ఉల్లేపల్లి ముపు బాధితులను పరామర్శించిన ప్రజాసంఘాలు

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో ఉల్లేపల్లి గ్రామంలో వరద తీవ్రతకు గురైన ముపు బాధితులను ఆదుకోవాలని, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజయ్య డిమాండ్ చేశారు. బుధవారం బాధితులకు బాసటగా నిలుస్తూ వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నష్టపోయిన వారికి సర్వేలు చేసి పరిహారం అందించాలని కోరారు. పశువులు, గొర్రెలు మేకలకు నష్టపరి హారం ఇవ్వాలని అన్నారు. ఇండ్లుకూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు నందిపాటి వెంకన్న, కామిడ్ల వెంకన్న, అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్(సీఐటీయూ) యూనియన్ మండల అధ్యక్షురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, మండల కార్యదర్శి గుమ్మడి కలమ్మ, అనపర్తి ఉమా, కామిల్లా విజయలక్ష్మి, కేవీపీఎస్ మాజీ నాయకులు ఎల్లయ్య పాల్గొన్నారు.

మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ కాలనిలలో భారీ వర్షాల కారణంగా కొట్టుకుపోయిన రోడ్డు సైడ్ డ్రైనేజీలను వెంటనే పునర్నిర్మాణం చేయాలని, మున్సిపాలిటీ వార్డులకు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ డిమాండ్ చేశారు. బధవారం మహబూబాబాద్ పట్టణం 16వ వార్డులోని ఏటీగడ్డతండా గిరిప్రసాద్ నగర్, ఎల్‌బీజీ రాహుల్‌నగర్ కాలనీలలో భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డు, సైడ్ డ్రైనేజీ, ఇండ్లు కూలిపోయిన బాధిత ప్రజలను, కాలనీ వాసులను పరామర్శించారు. ఈ సందర్భంగా బానోతు సీతారాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో 30ఏండ్లలో ఎన్నడూ చూడని విధంగా భారీ వర్షాలు కురిసాయన్నారు. మహబూబాబాద్ పట్టణంలో పేదలు ఇల్లు కట్టుకొని నివసిస్తున్న అవుట్ కట్స్ కాలనీలలోకి నీరు వచ్చి ఇల్లు కూలిపోయాయి అన్నారు. వెంటనే బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలు అన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్‌బీజీనగర్‌శాఖ కార్యదర్శి బడుగుల లక్ష్మయ్య, బానోతు సురేష్, బొజ్జా వెంకన్న, చుక్కల రాజు, పగడి సురేష్, బండి సురేష్, వేముల వెంకటేష్, ఎస్కే యాకుబ్, శ్రీను పాల్గొన్నారు.

అకారణంగా గురుకుల పార్ట్ టైం ఉద్యోగుల తొలగింపు

నవతెలంగాణ- ఇనుగుర్తి



రాష్ట్ర లో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూ ఉంటే చాలి చాలని జీతాలతో కాలం వెళ్లదీస్తూ పార్ట్ టైం లెక్చరర్ గా తమ జీవనం కొనసాగిస్తున్నారు.వారికి ఇచ్చే జీతం గోరంత పని కొండంత మరోవైపు రెగ్యులర్, పార్ట్ టైం లెక్చరర్ గా అవమానాలతో విధులు నిర్వహిస్తున్నారు. ఇదీ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ పార్ట్ టైం ఉద్యోగుల వ్యథ. వివరాల్లోకి వెళ్తే... మహబూ బాబాద్ జిల్లాలో ఐదు సొసైటీలకు గాను మొత్తం 63మంది టీచింగ్ నాన్ టీ చింగ్ సిబ్బంది ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6000 మందిని గురుకుల సొసైటీ సెక్రటరీ అలుగు వర్షిని అకారణంగా బుధవారం నుండి విధుల నుండి తొలగిం చడంతో దిక్కు తోచని స్థితిలో నిరుద్యోగులు ఆవేదనకు గురయ్యారు. తమ సమస్య పరిష్కారం కొరకు స్థానిక మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్‌కు బుధవారం పార్ట్ టైం ఉద్యోగులు పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. అకడ మీక్ ఇయర్ మధ్యస్థంలో ఉండగా విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించకుండా సెక్రటరీ అలుగు వర్షిని ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా దురదష్టకరమని భావోద్వేయానికి గురయ్యారు. మమ్ములను వీధులలోకి తీసుకొని మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకున్నారు. నిరుద్యోగులకు న్యాయం చే యాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ప్రసాద్, అనసూర్య, రాధిక, స్వాతి, పావని, వినోద్ ఉన్నారు.



సర్వే చేసి నివేదిక అందించాలి

మహబూబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల

నవతెలంగాణ- మరిపెడ

కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల మండల వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం మరిపెడ మండలం మండలంలో సీతారాంతండా, ఉల్లేపల్లి బాల్ని ధర్మారం. భూక్యతండా, తదితర గ్రామాలను పర్యటించారు. అనంతరం సీతారాం తండాలో రైతులతో కలిసి ఆమె మాట్లాడారు. మరిపెడ మండలంలో 8 రెవెన్యూ గ్రామపంచాయతీలలో జరిగిన పంట నష్టం అంచనా వేసి నివేదిక తయారు చేయాలని కోరారు. మరిపెడ మండలంలో సుమారు 6500 ఎకరాలలో అన్ని రకాల పంటలు నష్టపోవడం జరిగిందన్నారు. గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు పంటలను సందర్శించి సర్వే చేస్తున్నారని అన్నారు. పంట సర్వే చేయించి నష్టప రిహారం కోసం వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఏడిఏ విజయ్ చంద్ర, ఏవో వీరాసింగ్, బీటీఎం మనోహర్ ఉన్నారు.



నష్టపోయిన పంటలను అధికారుల పరిశీలన

నవతెలంగాణ-బయ్యారం

తుఫాన్ ప్రభావంతో మండలవ్యాప్తంగా మూడు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురవడంతో పలు రకాల పంటలు దెబ్బతిన్నాయి. చేతికి వచ్చిన పంటలు దెబ్బ తినడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది. విషయం తెలసుకున్న వ్యవసాయ శాఖ డివిజన్ ఏడిఏ శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి బాణోత్ రాంజీ నాయక్ బుధవారం మండల వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. మండల వ్యాప్తంగా వివిధ రకాల పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఇందులో వరి, మొక్కజొన్న, మిర్చి, పత్తి పంటలు నీట మునిగి దెబ్బ తిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు తడిచిన వరి పనలలో నీటిని బయటకు తీసి 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు. పూర్తిగా నష్టపోయిన పంటల వివరాలను నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు నంబూరి మధు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-గూడూరు

భారీ వర్షాల కారణంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎంసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పాకాలవాగు వెంట భారీ వరద ఉద్రిక్తత నష్టపోయిన మొక్కజొన్న పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆరుగాలం కష్టపడి పండించే వర్షాల ద్వారా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధ్వర్యంలో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30000 చొప్పున ఆర్థికసాయం అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు పార్టీ గూడూరు మండల కార్యదర్శి బందెల వీరస్వామి, జిల్లా నాయకులు కటకం బుచ్చిరామయ్య, మండల నాయకులు బండారి సత్యం, కుంచపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



వరద బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య

నవతెలంగాణ -మరిపెడ

రాష్ట్రంలో విస్తారంగా కురిసిన వర్షాలకు వరద తీవ్రతతో ముంపునకు గురైన వరద బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కులవివక్షత వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) జిల్లాఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య డిమాండ్ చేశారు. బుధవారం బాల్ని ధర్మారం గ్రామంలో ముంపునకు గురైన దళితకాలనీని ఆయన సందర్శించి వరదబాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ వరద తీవ్రతతో ఆకేరు వాగు ఉప్పొంగి సీతారాంతండా, బాల్నిధర్మారం, ఉల్లపల్లి, తేజావత్ తండా, భూక్యతండ, తదితర ప్రాంతాల్లో ప్రజలు ముంపునకు గురై అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. రాత్రి వేళల్లో ప్రాణాల అరిచేతుల్లో పెట్టుకొని గుట్టల వైపు పరుగులు తీసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా బాల్ని ధర్మారం గ్రామంలో 40 కుటుంబాలు వరద తాకిడికి తడిసి ముద్దగా, అందులో ఆకేరు వాగు పక్కన ఉన్న దళిత కాలనీ 21 కుటుంబాల ప్రజలు ప్రమాదం నుండి బయటపడ్డారన్నారు. వీరంతా సర్వసం కోల్పోయినట్టు బాధితులు మాతో వాపోయారని పేర్కొన్నారు. 10క్వింటాల బియ్యం, నగదు డబ్బులు, 50 సిమెంటు కట్టలు, మొక్కజొన్నలు, మిర్చి, ధాన్యం, శనిక్కాయ, మంచాలు, ఇంట్లో ఉన్న వస్తువులు కోళ్లు, పశువులు, కొట్టుకపోయినట్లు తెలిపారు. ఈ గ్రామంలో రేషన్ డీలర్ బోళ్ల సర్వీస్ 30 బస్తాలు బియ్యం తడిసి ముద్దయినట్లు ఆవేదన చెందారు. అధికారులు కాలనీని సందర్శించి వారికి జరిగిన నష్టపరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సూరయ్య, బోళ్ల గోపయ్య, వడ్లకొండ వెంకన్న, వడ్లకొండ మైసయ్య, బొజ్జ మల్లయ్య, సర్వీస్, వడ్లకొండ అనసూయ, రామన్న, గౌనీ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టుల ధర్నాతో అధికారుల్లో చలనం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తొర్రూరు నుండి అమ్మపురం, అన్నారం వెళ్లే రహదారి తెగిపోయి దాదాపు వారం రోజులుగా బస్సులు నడవక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంలో వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు ఆర్అండ్‌బి అధికారులు స్పందించారు. బుధవారం రహదారి మరమ్మత్తులు పూర్తిచేసి బస్సులు నడిచేలా చేశారు. దీంతో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపెల్లి రవి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు ధర్నాలు చేయకముందే అధికారులు ముందుగా పర్యవేక్షించి, తగిన పనులు చేపట్టాలని అన్నారు. రోడ్డు మరమ్మత్తులు పూర్తిచేసేందుకు స్పందించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి వామపక్ష పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.



సాయంలో మేటి.. సేవలో ఘనాపాటి..
అందరివాడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి..

నవతెలంగాణ-రాయపర్తి

ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో మేటి.. నిరంతరం ప్రజా సేవ చేయడంలో ఘనాపాటి.. అందరివాడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రజా సేవలో నిమగ్నమై అందరికీ ఆపద్బాంధవుడిలా నిలుస్తున్నారు ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత శ్రీనివాస్ రెడ్డి. బుధవారం మండలంలోని గట్టికల్ గ్రామ శివారులోని సవారు లచ్చమ్మ గుడికి రూ.30 వేలను విరాళంగా అందజేసి గుడిలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి రాగన్నగూడెం, తిర్మలాయపల్లి గ్రామాల్లో బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందచేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సొంత మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడంలో ఎనలేని తృప్తి కలుగుతుందన్నారు. ఆపత్కాల సమయంలో ఎవ్వరు ఇబ్బంది పడకూడదనే సదుద్దేశంతో సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేతాకుల మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కోల సంపత్, గోవర్ధన్ రెడ్డి, సామాజిక కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్తులు లతదితరులు పాల్గొన్నారు.

కాళోజి జయంతిని ఘనంగా నిర్వహించాలి
విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారంగా జిల్లాలోని పాఠశాలల్లో ఘనంగా పద్మ విభూషణ్, ప్రజా కవి కాళోజి జ యంతి ఉత్సవాలు, తెలంగాణ భాషా దినోత్స వాలు జరపాలని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధి కారి మామిడి జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో తెలి పారు. ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కాళోజి జీవితం, సాహిత్యం అను అంశం మీద వ్యాసరచన, ఉప న్యాస పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 5వ తేదీ గురువారం రోజున మండల స్థాయి పోటీలు జరుగుతాయని, మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని, 6వ తేదీ శుక్రవా°ం రోజున శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. ఇట్టి పోటీలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి రూ. 1500ల నగదు బహుమతి, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థికి రూ.1000ల నగదు బహుమతి, తృతీయ స్థానం పొందిన విద్యార్థికి రూ. 500ల నగదు బహుమతి అందించబడుతుందన్నారు. సెప్టెంబర్ 9వ తేదీన కాళోజి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వరంగల్ నగరంలో ప్రారంభమగు కాళోజి కళాక్షేత్రంలో జరుగు సమావేశంలో ఇట్టి బహుమతులు విద్యార్థులకు అందించబడునని, వివరాలకు జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ 9848 87 8455 మొబైల్ నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ - పర్వతగిరి

వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి ఉదయ్‌రాజ్ సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో బుధవారం ఆయన మీడియాకు తెలిపారు. ప్రధానంగా దోమలు, ఈగలు, ఆహారం మరియు నీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల జాగ్రత్త గా ఉండాలని తెలిపారు. దోమల వృద్ధి వల్ల డెంగ్యూ, మలేరియా, గున్యా వంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు, కిటికీలకు దోమతెరలు అమర్చుకోవాలని, ప్రతి శుక్రవారం ఇంటి లోని నీటి నిల్వలను పారబోసి, శుభ్రం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని సూచించారు. అనారోగ్య సమస్యలుంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి తగు చికిత్స పొందాలని సూచించారు.

ఇంటింటికి విద్యుత్ మీటర్ల కనెక్షన్లు..

నవతెలంగాణ - పర్వతగిరి

ఈ నెల 15వ తేదీ వరకు మండలం లోని ప్రతీ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలకు విద్యుత్ సిబ్బంది ఇంటింటికి తిరిగి మీటర్లు బిగించడం జరుగుతుందని పర్వత గిరి ఏడీఈ చంద్రమౌళి తెలిపారు. తండాలలోని ప్రజలకు ప్రభుత్వం కల్పించిన రాయితీతో విద్యుత్ మీటర్ కనెక్షన్ అక్కడికక్కడే రశీదు చింపి ఇవ్వబడునన్నారు. గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తు ఇవ్వబడునట్లు తెలిపారు. తండాలలోని ఎస్సీ కాలనీలలోని ప్రజలు కేవలం రూ.825/- చెల్లించి రశీదు తీసుకొని అక్కడికక్కడే విద్యుత్ కనెక్షన్ పొందగలరని తెలిపారు. తండాలలో ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్ తీసుకున్నచో ఆతండాకు అవసరమైన అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టడానికి అవకాశం కలదని, ప్రతీ ఒక్కరూ తప్పకుండా అధికారికంగా విద్యుత్ కనెక్షన్ తీసుకొని గృహ జ్యోతి స్కీం ద్వారా ఉచిత విద్యుత్తు పొందగలరని సూచించారు.

చిరు వ్యాపారాల తోనే ఆర్థిక ప్రగతి

నవతెలంగాణ - పర్వతగిరి



చిరు వ్యాపారాలతోనే ఆర్థిక ప్రగతి సాధించవచ్చని పర్వత గిరి మాజీ సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు అన్నారు. మండల కేంద్రం లో బుధవారం అడేపు శశిరేఖ, కృష్ణ, చిన్నపెల్లి కుమార్ లకు నేషనల్ ఎగ్గ్ కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు పర్వతగిరి ముద్దుబిడ్డ ఎర్రబెల్లి ప్రదీప్ రావు సహకరంతో ఎగ్గ్ కార్ట్ బండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, రైతు కో ఆర్డినేటర్ జూలపెల్లి దేవేందర్ రావు, బీఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకటేశ్వర్లు, వీరితో పాటు నాయకులు బూర శ్యామ్, బొట్ల శ్రీకాంత్, బోట్ల భాస్కర్, అర్షం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్విట్టర్ లో జీవంజీ దీప్తికి సీఎం అభినందనలు

నవతెలంగాణ - పర్వతగిరి

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గంలోని పర్వత గిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన జీవంజీ దీప్తి ప్యారిస్ ఒలంపిక్ అథ్లెట్ లో మూడవ స్థానంలో సాధించగా వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ లో అభినందించినలు తెలిపారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవాంజి మంగళవారం రాత్రి పారిస్ లో జరిగిన 400 మీటర్ల టీ-20 విభాగం ఫైనల్లో దీప్తి 55.82 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని మూడో స్థానంలో నిలవడంతో కాంస్య పతకం సాధించి ఒలింపిక్స్ చరిత్రలో పతకం సాధించిన తొలి తెలుగు క్రీడాకారిణిగా తెలంగాణ అథ్లెట్ దీప్తి జీవాంజి చరిత్ర సృష్టించి కాంస్య పతకం సాధించిన సందర్భంగా వారి తల్లిదండ్రులకు సిఎం రేవంత్‌రెడ్డి ఫోన్‌లో అభినందనలు తెలిపారు. అలాగే మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు.

భారీ వర్షాలకు కూలిన ఇండ్లను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ - పర్వతగిరి



గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో వర్షాలకు కూలిపోయిన ఇండ్లను బుధవారం మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మంద భారతి పరిశీలించారు. ఈసందర్భంగా వారికి ప్రభుత్వం నుండి ఆర్థిక వ్యవసాయం అందేలా ఏర్పాటు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఆమెతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
గురువారం సెప్టెంబర్ 05, 2024 www.navatelangana.com

వాడగూడెంలో వైద్య శిబిరం.. మందుల పంపిణీ..

నవతెలంగాణ-మంగపేట:



మండలంలోని వాడగూడెం గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చుంచుపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున తెలిపారు. గ్రామంలో తిరుగుతూ ఇంటింటి ఫీవర్ సర్వే చేయడంతో పాటు అవసరం ఉన్న రోగులనుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు జరిపినట్లు వెల్లడించింది. ఈ వైద్య శిబిరంలో 84 మందిని పరీక్షించగా 9మంది జ్వర పీడితులను గుర్తించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు. వర్షాకాలంలో వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే వేడి ఆహారాన్ని తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని వ్యక్తిగత శుభ్రతను పాటించడంతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ పద్మ, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బడే నాగజ్యోతి
మృతుల కుటుంబాలకు పరామర్శ.. ఆర్థికసాయం అందజేత..

నవతెలంగాణ-మంగపేట:

బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించే కార్యకర్తలకు అండగా ఉండి వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం మండలంలో పర్యటించిన ఆమె బ్రాహ్మణపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పొండ శ్రీనివాస్ కూతురు బొగ్గం పూజ మృతి చెందిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి పూజ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించింది. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5 వేల ఆర్థిక సాయం అందించింది. అక్కడి నుండి వాడగూడెం గ్రామానికి చేరుకున్న జ్యోతి గ్రామంలో ఇటీవల మృతి చెందిన చెందిన చిక్కుల రమణ కుటుంబాన్ని ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు రూ.ఐదు వేల ఆర్థికసాయంగా ఇచ్చింది. కత్తిగూడెం గ్రామంలో ఇటీవలే మృతి చెందిన ఇమ్మడి ఎల్లయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు రూ.2 వేలు ఆర్థిక సాయం అందజేశారు. తిమ్మంపేట గ్రామానికి చెందిన పత్రిక విలేకరి బొడ ప్రవీణ్ గత కొద్దిరోజుల నుండి జ్వరంతో బాధపడుతున్న బోడ ప్రవీణ్‌ను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందజేశారన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పార్టీ నాయకులు యడ్లపెల్లి నర్సింహారావు, మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్ సిద్ధాంశెట్టి లక్ష్మన్‌రావు, మండల నాయకులు మాలికంత శంకర్, చల్లగురుగుల తిరుపతి, సురేందర్, మూర్తి, మాడి శోభన్, గుండారపు రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు, రూప భద్రయ్య, రొడ్డ సుదర్శన్, తుక్కని శ్రీనివాస్, మునిగలా సాంబలు, యాగ్గడి అర్జున్ పార్టీ యూత్ నాయకులు, రాజమల్ల సుకుమార్, కర్రీ శ్రీను, హుసేన్, కౌసర్, మహిళలు, గుమ్మలా కృష్ణవేణి, సరిత, నాగలక్ష్మి, సావిత్రి, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, సోషల్ మీడియా వారియర్స్ గంధం కిషోర్, దూలగొండ సాంబశివరావు, బియ్యని శ్రీనివాస్, మునిగలా నరేష్, బట్ట నర్సింహారావు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లాకు ఎల్లో అలర్ట్..

జారీ చేసిన వాతావరణ శాఖ
మరో రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
ములుగు డీఎస్పీ నలువాల రవీందర్

నవతెలంగాణ - ములుగు

గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మరో రెండు రోజులపాటు ములుగు జిల్లాలో ఎల్లో అలర్ట్ ను వాతావరణ శాఖ జారీ చేసిందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ములుగు డీఎస్పీ నలువాల రవీందర్ తెలిపారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని, ఎట్టి పరిస్థితుల్లో వాగులలో, రిజర్వాయర్లలో చేపల వేటకు వెళ్లకూడదని తెలిపారు. వాగులు దాటే ప్రయత్నం అసలు చేయకూడదని, ఆకస్మికంగా వరద పెరిగే అవకాశాలు ఉన్నాయని, భారీ వర్ష సూచన కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువుల కాపరులు అడవులలోకి వెళ్లకూడదన్నారు.



శిధిలావస్థలో ఉన్న నివాసాలలో ఉంటున్న వారు వెంటనే ఖాళీ చేసి తమ బంధువుల ఇల్లలోకి గాని రక్షణ శిబిరాలలోకి గాని వెళ్లాలని డిఎస్పీ తెలిపారు.

వరంగల్ బస్‌స్టాండ్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి



ఎంసీపీఐ(యూ) నగర కార్యదర్శి జగదీశ్వర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రయాణికుల సౌకర్యార్థం వరంగల్‌లో నూతనంగా నిర్మిస్తున్న బస్టాండ్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎంసీపీఐ(యూ) వరంగల్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎంసీపీఐ(యూ) వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో తాత్కాలిక బస్టాండ్‌ను సందర్శించి ప్రయాణికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతన బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలో అత్యంత కీలకమైన వరంగల్ బస్టాండ్ నుంచి ప్రతిరోజు వేలాది మంది ప్రయాణికులు, సమీప గ్రామాల ప్రజలు విద్యార్థులు వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తారన్నారు. ఆధునికత పేరుతో ఉన్న బస్టాండ్‌ను కూల్చివేసి ఏర్పాటు చేసిన తాత్కాలికంగా బస్టాండ్ లో ప్రయాణికులకు కనీస సదుపాయాలు కల్పించలేదని మండిపడ్డారు. బస్టాండ్ నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని గత ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా కుంటి సాకులతో బస్టాండ్ నిర్మాణాన్ని ఆధునీకరించకుండా వదిలేశారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిలో పయనిస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. ఇప్పటికైనా వెంటనే బస్టాండ్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు అయిత నగేష్, నలిమేల రవి, శ్రీలత, వేణుమాధవ్, రాజేందర్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

నవతెలంగాణ-కాశిబుగ్గ

నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపు వస్తుందని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని మడికొండకు చెందిన మాదిరెడ్డి అహల్యమ్మ (90) అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యుల అంగీకారంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ఎల్‌వీ ప్రసాద్ నేత్ర సేకరణ నిపుణుడు రాజేంద్రప్రసాద్‌ల ద్వారా అహల్యమ్మ నేత్రాలను సేకరించారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ నేత్రదానం వలన ఇద్దరు అంధులకు చూపు రావడంతో పాటు నేత్ర వైద్య విద్యకు, శాస్త్ర పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిఒక్కరూ నేత్రదానం చేయడాన్ని సామాజిక బాధ్యతగా భావించి ముందుకు రావాలని కోరారు. అనంతరం అహల్యమ్మ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపి నేత్రదాన సర్టిఫికెట్ అందజేశారు. ఈకార్యక్రమంలో అహల్యమ కుటుంబ సభ్యులు విజయలక్ష్మి, విద్యాసాగర్ రెడ్డి, నరోత్తం రెడ్డి 64వ డివిజన్ కార్పొరేటర్ రాధికారెడ్డి, దామోదర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని 3వ డివిజన్ లో ఇటీవల కొండేటి రాజేందర్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందగా బుధవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యం, 15 లీటర్ల వంట నూనె అందజేశారు. ఈ కార్యక్రమంలో కోమలగిరి రాము, మధుకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అమ్మిరెడ్డి, కోల సంపత్, ముంజ కష్ణ, శ్రీకాంత్, విక్రమ్ పృథ్వీ, చల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

నవతెలంగాణ - నెక్కొండ



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యార్థులు పాఠశాలలకు వచ్చేటప్పుడు తిరిగి ఇంటికి క్షేమంగా వెళ్లే లాగా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని నెక్కొండ ఎంపీడీవో దయాకర్ కోరారు. నెక్కొండ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను బుధవారం సందర్శించారు. మండలంలోని అప్పలరావుపేట ఉన్నత పాఠశాల , ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల తరగతి గదులు స్థితిగతులపై ఆరా తీశారు. విద్యార్థుల ఉపాధ్యాయుల నమోదును పరిశీలించారు.

వడ్డె వాగులో గల్లంతయిన వ్యక్తి మృతి
హజ్మత్ మృతదేహం లభ్యం..

నవతెలంగాణ- నెక్కొండ



నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామ సమీపంలో మంగళవారం వట్టివాగులో గల్లంతైన షేక్ హజ్మత్ (35) వ్యక్తి మృతదేహం బుధవారం రాత్రి లభ్యమైంది. రెవెన్యూ, పోలీస్, ఫైర్ సిబ్బంది ఘటన జరిగినప్పటి నుంచి గజ ఈతగాళ్లు, డ్రోన్ కెమెరాలతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో మడిపల్లె శివారులో బుధవారం మధ్యాహ్నం వట్టివాగులో హజ్మత్ మృతదేహం లభ్యమైంది. మృతునికి భార్య చాందిని, కుమారుడు ఇఫ్రాన్, కూతురు చహనలు ఉన్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గాలింపు చర్యలల్లో తహసీల్దార్ రాజు కుమార్, నెక్కొండ సీఐ చంద్రమోహన్, నెక్కొండ, చెన్నారావుపేట ఎస్సైలు మహేందర్, అరుణ్ కుమార్, కార్యదర్శి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా పారిశుధ్య పనులు

నవతెలంగాణ-పర్వతగిరి

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండల కేంద్రం లో వర్షంలో సైతం జీపీ సిబ్బంది బుధవారం గ్రామంలోని పలు వీధులలో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయడం, త్రాగునీటి సమస్య లేకుండా పనులు నిర్వహిస్తున్నారు. ప్రజల రక్షణ తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్నామని జీపీ సిబ్బంది తెలిపారు.

శాస్త్రీయ దక్పథంతో అడవి నష్ట నివారణ చర్యలు చేపట్టాలి
డాక్టర్ సుతారి సతీష్

నవతెలంగాణ - ములుగు



శాస్త్రీయ దక్పథంతో అడవి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని డాక్టర్ సుతారి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ నేడు మానవ తప్పిదాల వలన జరుగుతున్న నష్టాన్ని మనం నిత్యం అతివృష్టి, అనావృష్టిల రూపంలో, నిరంతరం వాతావరణంలో జరుగుతున్న మార్పులను అనుభవిస్తూనే ఉన్నామని, అయినా మన ప్రవర్తనలో మార్పు రావడం లేదని, గత మూడు, నాలుగు రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వానలు, జరుగుతున్న నష్టాన్ని మనం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నామని, తగ్గట్టుగా మార్పులు చేసుకుంటూ వెళున్నామని, కాని శాశ్వత ప్రాతిపదికన ఆలోచించడం లేదన్నారు. గతనెల, ఆగస్టు 31 వ తేదీ సాయంత్రం ములుగు జిల్లా ఏటూరునాగారం అభయారణ్యంలో తాడ్వాయి నుండి మేడారం వెళ్లే దారిలో రహదారికి ఇరువైపులా సుమారు 200 హెక్టార్‌లలో విస్తరించియున్న సహజ సిద్ధ అటవీ ప్రాంతం పూర్తిగా ధ్వంసం అయ్యిందని, చాలా హృదయ విదారకమైన సంఘటన, అటువంటి సంఘటన మన ప్రాంతం లో ఎన్నడూ కినివిని ఎరగలేదని, కొన్ని చెట్లు పూర్తిగా వేళ్ళతో కిందపడిపోగా, మరికొన్నింటి చెట్ల కొమ్మలు పూర్తిగా, పాక్షికంగా విరిగి మోడులు మాత్రమే మిగిలాయంటే జరిగిన నష్టం మనం ఊహించడానికి కూడా సాధ్యం కాదని ఇక్కడ మనం ఒక్క చెట్ల గురించి మాత్రమే మాట్లాడుకోవడం చాలా తప్పు, ఎందుకంటే, అట్టి వనాలను ఆధారంగా చేసుకుని జీవిస్తున్న పక్షులు, సరీసృపాలు, క్రిములు, కీటకాలు, వాటి తరాలు, ఇతరత్రా జీవుల గురించి, వాటి - వాటి మధ్య చెదిరిపోయిన సంబంధాలను గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. జరగాల్సిన నష్టం జరిగింది, దానికి నివారణ చర్యలను శాస్త్రీయ దక్పథంతో తీసుకోవాలన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: డీఎస్పీ
మేడారంలోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు జీకే బుక్స్ పంపిణీ



నవతెలంగాణ -తాడ్వాయి

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాల అధిరోహించాలని ములుగు డీఎస్పీ ఎన్.రవీందర్ అన్నారు. బుధవారం మండలంలోని స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డితో కలిసి మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని 9, 10వ తరగతి 250 మంది విద్యార్థినిలకు జనరల్ నాలెడ్జ్ (జీకే) బుక్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడిలో గురికాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ఎన్నో కష్టాలను భరించి, మనలను చదివించిన, మన తల్లిదండ్రులకు మనం ఇచ్చే గొప్ప కానుక మన విజయమని వారన్నారు. పాఠాలు బోధించిన టీచర్లకు, అష్ట కష్టాలు పడి చదివించిన తల్లిదండ్రులకు, పాఠశాలలకు మంచి పేరు తీసుకు వచ్చినందుకు గ్రామస్తులు ఎంతో సంతోషపడుతారన్నారు. అనంతరం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు భవిష్యత్తులో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సాయిబాబా, ఉపాధ్యాయులు సుతారి రమేష్, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-మంగపేట:

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని కత్తి గూడెం గ్రామానికి చెందిన ఇమ్మడి ఎర్రయ్య కుటుంబానికి బుధవారం శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు 25 కిలోల బియ్యాన్ని రూ.2వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మండల సంతోష్ , గంధం కిషోర్‌లు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవలు అందించడంలో శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ ఎల్లవేళలా ముందుంటుందని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించేందుకు ట్రస్ట్ చైర్మన్ బాడీశ నాగ రమేష్ నిరంతరం తన సహాయ కార్యక్రమాలను కొనసాగిస్తుండడం అభినందనీయమని తెలిపారు. ఇమ్మడి ఎర్రయ్య కుటుంబ పరిస్థితులు తెలుసుకున్న నాగ రమేష్ కత్తి గూడెం గ్రామానికి చెందిన యువకుల ద్వారా నగదును, బియ్యాన్ని ఎర్రయ్య కుటుంబానికి అందించాడని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు మెరుగు శేఖర్, మచ్చుబోతుల వెంకటనారాయణ, మురికి నరసింహారావు, గొల్లమూడి సుధీర్, బుక్కల నాగేష్, మండలం మురళీబాషా అబ్బయ్య, ఇమ్మడి సతీష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీఎల్ రవి

నవతెలంగాణ-మంగపేట:

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని రమణక్కపేట ప్రభుత్వ పాఠశాలలో కొంతమంది వ్యక్తులు దొంగతనం చేశారని, సెక్యూరిటీ లేక ప్రభుత్వ పాఠశాలలకు రక్షణ కరువైందని, ఫలితంగా దొంగలకు, ఆకతాయిలకు అడ్డాగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. అనేక పాఠశాలల్లో విద్యార్థులకు వాష్‌రూమ్ లు పూర్తిస్థాయిలో లేక పోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపాడు. ఆకతాయిల మూలంగా విద్యార్థుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాప్ లకు కూడా రక్షణ లేదని, ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.



సంక్షిప్త వార్తలు...

భారీ వర్షాలు.. జాగ్రత్త సుమా..
ఎస్పీ సుధీర్ రామనాథ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో వర్షం ప్రభావం ఇంకా వీడలేదని ఆరెంజ్ అలెర్ట్ ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అత్యవసరమైతే తప్ప బయటకు రాకండి అని, ప్రయాణాలు మానుకోవడం మంచిది అని, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రకటనలో తెలిపారు. వరద నీటితో నిండి పోయిన రోడ్లను దాటడానికి ప్రయత్నించొద్దని అన్నారు. వర్షాల కారణంగా రోడ్లు బురదమయంగా మారాయని, వాహనాల టైర్లు జారి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నదని అన్నారు. వాహనదారులు నెమ్మదిగా తమ వాహనాలతో ప్రయాణించాలి అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం సూచించిన సూచనలు మేరకు ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అధికారులకు సహకరించాలని అన్నారు. ఏదైనా ప్రమాదం ఎదురైతే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సహాయ సహకారాలు వినియోగించుకోవాలన్నారు. జిల్లా పోలీస్‌శాఖ 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటుంది అన్నారు. ప్రజల రక్షణ కొరకు తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసు వారు విధించిన ఆంక్షలును ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు నూతన భవనం నిర్మించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు కోరారు. బుధవారం కాలేజీని సందర్శించి ఆయన మాట్లాడారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ కాలేజీ శిథిలావస్థలో ఉండడం సిగ్గుచేటన్నారు. కళాశాల గురించి పట్టించుకునే నాదుడే కరువు అయ్యారని అన్నారు. తరగతి గదులలోకి నీరు చేరి, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థులు నేర్చుకోవాడానికి పరకారాలు కూడా సరిగ్గా లేవని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వ కళాశాలను సందర్శించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ గందసిరి జ్యోతి బసు, నాయకులు రాజేష్, మహేష్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
డివైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీవైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ జిల్లా ఉపాధ్యక్షురాలు బంధు సుజాత ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని ప్రజలంతా వర్షాకాలం దోమలు ఇతరత్రా కీటకాలతో సంభవించే డెంగ్యూ మలేరియా సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని చిన్నపాటి జ్వరం ఉన్నా... ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న వైద్యులు అందరు కూడా కాలనీలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు డీవైఎఫ్ఐ సహకరిస్తుందన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి
ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి

నవతెలంగాణ-గణపురం

మైలారం గాంధీనగర్ గ్రామాల మధ్య ఉన్న గుట్టపై ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని, ప్రభుత్వ భూమిలో హద్దులు ఏర్పాటు చేయాలని ధర్మ సమజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 204, 205 సర్వే నెంబర్‌లో దాదాపుగా 750 ఎకరాల భూమి ఉందన్నారు. 25 సంవత్సరాల నుండి కొందరు కబ్జా చేసి హద్దులు ఏర్పాటు చేసుకున్నారన్నారు. మైలారం గాంధీనగర్‌కు పట్వారిగా ఉన్న అతను మరి కొందరు అధికారులు ఇష్టం వచ్చినట్లు దొంగ పట్టాలు ఇచ్చాడన్నారు. రెవెన్యూ అధికారుల స్వార్థం వల్ల ప్రస్తుతం మైలారం గుట్ట బొందల గడ్డ గా మారిందన్నారు. ఇది ఒక కానిస్టేబుల్ మాత్రమే కబ్జా చేయలేదని, గాంధీనగర్ మైలారం రెండు గ్రామాలకు చెందిన చోటామోటా నాయకులు అధికారులకు డబ్బులు ఇచ్చి పట్టాలు పొందారన్నారు. ఇప్పటికైనా 204 .205 సర్వే నెంబర్ లో ఉన్న మొత్తం పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథకు మహాత్మ జ్యోతిరావు పూలే స్కూలుకు గాంధీనగర్ డబుల్ బెడ్ రూమ్‌లకు ఎడ్యుకేషన్ హబ్‌కు, ఇండస్ట్రియల్ పార్కుకు 60 ఎకరాలు ఇలా ఉన్న భూమిలో మొత్తం ఎంత కేటాయించారో ఇప్పటివరకు రెవెన్యూ వారు చెప్పలేదన్నారు. గత ప్రభుత్వం విలేకరులకు భూమిని కేటాయించామని చెప్పిందని, కానీ వివరాలు లేవన్నారు. మైలారం మల్లన్న దేవాలయాన్ని అనుకొని మైలారంలోని వివిధ కుల సంఘ ల వాళ్ల దేవుళ్లను పెట్టుకున్నారని, వారికి భూమిని కేటాయించలేదన్నారు.నిరుపేద భూమిలేని నిరుపేదలకు భూమిని ఇంటి స్థలంగా ఆ భూమిని కేటాయించాలన్నారు. మైలారం గుట్ట చుట్టూ రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. లేదంటే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.



కృష్ణమూర్తికి ఘన నివాళులు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మాజీ సర్పంచ్, మాజీ కాళేశ్వరం టెంపుల్ ఛైర్మన్ గుడాల కృష్ణమూర్తి మరణించారు. ఆయన పార్థీవ దేహానికి బుధవారం మహదేవపూర మండల కేంద్రంలో ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ గుడాల శ్రీనివాస్ స్థానిక బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆయన మిత్రబృందం పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు.



ప్రెస్ క్లబ్ బృందం పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొమురయ్య కుటుంబాన్ని బుధవారం మండలానికి చెందిన ప్రెస్ క్లబ్ బందం పరామర్శించారు. మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన సీపీఐ మండల కార్యదర్శి పెంట రవి తండ్రి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా మండల ప్రెస్ క్లబ్ కోశాధికారి రహీం పాషా, ఉపాధ్యక్షులు బండి కమలాకర్, సంయుక్త కార్యదర్శి అంబాల రవీందర్, సీనియర్ రిపోర్టర్ కటకం రాజు కలిసి కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు. వారి వెంట రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నారపు రాజేందర్ తదితరులు ఉన్నారు.

రాజి మార్గమే రాజా మార్గం : జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాజీమార్గమే రాజా మార్గమని, లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు అన్నారు. బుధవారం న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు మాట్లాడుతూ... జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్28న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేయడానికి కృషి చేయాలని అన్నారు. ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, న్యాయవాదులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం.. మానుకోటకు భారీ నష్టం

సుమారు రూ.100 కోట్లు తక్షణ సాయం అవసరం
ప్రభుత్వం మంజూరు చేయాలని అధికారుల వేడుకోలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు జనజీవనం అతలాకుతలమైంది. పేదల గహాలు మునిగి పోగా భవనాల సెల్లార్లలోకి నీళ్లు వచ్చి సామాన్లు తడిసి ముద్దయ్యాయి. 30 ఏండ్ల క్రితం నాటి వర్షం మళ్ళీ కురిసిందని ప్రజలు చెబుతున్నారు. అలాగే సుమారు 19,572మంది రైతులకు చెందిన 27,639 ఎకరాలలో పంట నష్టం వాటినట్లు అధికారులు అంచనా వేశారు. ఇందులో 558 ఆవాసాలలో రైతులకు నష్టం జరిగినట్లు గుర్తించారు 4302మంది రైతులకు చెందిన 5764 ఎకరాల్లో పత్తి పంట నష్టం జరిగింది. 2001 మంది రైతులకు చెందిన 2796 ఎకరాలలో మొక్కజొన్న పంట నష్టం వాటిల్లింది. 11,794 మంది రైతులకు చెందిన 16810 ఎకరాల్లో వరి పంట నష్టం జరిగింది. తొర్రూరు మండలంలోని నాంచారిమదూరులో బొప్పాయి తోటలకు నష్టం వాటిల్లింది. 30 ఎకరాలలో బొప్పాయి తోట నేలమట్టమైంది. వివిధ గ్రామాలలో సుమారు 675 ఎకరాల మిరప తోట, పసుపు తోటలకు ముంపునకు గురయ్యాయని జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న తెలిపారు. అలాగే జిల్లాలో మొత్తం 1590 చెరువులు ఉండగా 1550 చెరువులు పూర్తిగా నిండాయి. ఇంకా 40 చెరువులు నిండాల్సి ఉంది. జిల్లాలోని మహబూబాబాద్ మండలంలో 7చెరువులు గూడూరులో 2, దంతాలపల్లిలో 5, కొరివిలో 3, నరసింహులపేటలో 5, మరిపెడలో 9, కేసముద్రంలో 4, ఇనుగుర్తిలో 3, నెల్లికుదురు 5, కొత్తగూడలో 2 గంగారంలో 1, చిన్న గూడూరులో 6 చెరువులు గండ్లు పడ్డాయి. మహబూబాబాద్ పట్టణంలో బంధం చెరువు, దామెర చెరువులకు గండ్లు పడ్డాయి. మొత్తంగా 53 చెరువులకు భారీ గండ్లు పడ్డాయని మరమ్మతులకు సుమారు రూ.2కోట్ల3లక్షలు తక్షణం అవసరమని ఐబీ ఈఈ సమ్మిరెడ్డి తెలిపారు. అలాగే మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 20 ప్రాంతాల్లో రహదారులకు నష్టం వాటిల్లింది. ప్రధానంగా 10చోట్ల రోడ్లకు గండి పడింది. మరో 10చోట్ల రోడ్లు కోతకు గురయ్యాయి. ఊకల-






తొర్రూరు, మహబూబాబాద్ -ఇల్లందు, కందికొండ-చిన్నగూడూరు, ఎల్లంపేట-మహబూబాబాద్, జంగిలికొండ రోడ్డు నుంచి కొత్తూరు వరకు, మహబూబాబాద్- మరిపెడ, మహబూబాబాద్- ఖమ్మం, మహబూబాబాద్-నెల్లికుదురు రహదారులలో రోడ్లకు తీరని నష్టం వాటిల్లింది. తక్షణ వరమ్మతులకు తాత్కాలికంగా రూ.2కోట్లు అవసరం అని ఆర్అండ్‌బి ఈఈ భీమ్లా నాయక్ తెలిపారు. అలాగే మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల కారణంగా మున్సిపల్ పరిధి 36 వార్డులలోని విలీన గ్రామాలు, శివారు కాలనీలలో అంతర్గత రోడ్లు, ప్రధాన రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, పైపులైన్లు విద్యుత్ స్తంభాలు, లైన్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. బంధం చెరువు, నిజాం చెరువు మత్తడి వరద నీరు ఇండ్లలోకి రావడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం మరియు బంధం చెరువు మత్తడి, నిజాం చెరువు మత్తడి నాలాలు ఏర్పాటుకు మహబూబాబాద్ మున్సిపాలిటీకి తక్షణమే రూ.15 కోట్లు ప్రభత్వం మంజూరు చేయాలని మున్సిపల్ చైర్మెన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... క్షేత్రస్థాయి నుండి ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. సహాయక చర్యలు, పునరావాస కేంద్రాలు ఏర్పాట్లలో అలసత్వం వహించొద్దని సూచించారు. ముంపు ప్రాంతాల ప్రజల రక్షణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అధికార యంత్రాంగం అన్ని సమయాలలోను అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సేవలకు కలెక్టరేట్ తో పాటు అన్ని మండలాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సేవలకు ప్రజలు కలెక్టరేట్ నందు 24 గంటలు పనిచేయు విధంగా ఏర్పాటు చేసిన 9030632608, 18004251123 కంట్రోల్ రూము నంబర్లకు ఫోన్ చేయాలని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార



యంత్రాంగం అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ సిబ్బంది అత్యవసర సేవల్లో ఉన్నందున ఎలాంటి సెలవులు అనుమతించ బడవని తెలిపారు. ప్రజలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నారని యంత్రాంగం అన్ని తానై పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ఎడతెరిపి లేని వర్షాల వల్ల జిల్లాలోని అన్ని చెరువులు, వాగులు ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయని, చెరువులు, వాగులు చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చిన్నా, పెద్ద చెరువులు, వాగులు నిండుకుని ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు, సెల్ఫీలు, ఫోటోల కోసం ప్రజలు వస్తుంటారని, నీటి ప్రవాహం వల్ల ప్రమాదం పొంచి ఉందని, పడిపోయే అవకాశాలున్నాయని ఎవరూ వెళ్ళొద్దని ఆయన అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అలాగే పశువులను మేతకు బయటికి వద లొద్దని తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముందస్తు ప్రణాళికలతో చేపట్టిన చర్యలల్లో ప్రభుత్వ యంత్రాంగపు విధులను కలెక్టర్ అభినందించారు. పూర్తిగా వర్షాలు వరదలు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇదే పనితీరును కనబరిచాలని అన్నారు. విపత్కర పరిస్థితిల్లో ప్రజలు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు.



పంట పొలాల నష్టాన్ని గుర్తించిన అధికారులు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

పంట పొలాల నష్టాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించి పరిశీలించారు మండలంలోని గోపలగిరి గ్రామంలో సందర్శించి అధిక వర్షాలకు నష్టపోయిన బొప్పాయి, వరి పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ మండలంలో పత్తి 795, వరి పంట 660ఎకరాలు ప్రాథమికంగా నష్టపోయినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెళికట్టే వినయ్ వర్మ తొర్రూర్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవళిక , రైతులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో వరద నష్టంతో తీవ్రంగా విలబిలిలాడిన గ్రామ ప్రజలకు బుధవారం రెడ్ క్రాస్ క్రాస్ వారి సహాయంతో ర నిత్యావసర వస్తువులు దుప్పట్లు పంపిణీ చేసినట్లు రెడ్ క్రాస్ బాధ్యులు పివి ప్రసాద్ తెలిపారు. చెరువుల తెగి ఊరు మొత్తం ముంపునకు గురై, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ పూర్తిగా నీటితో నిండి పలు కుటుంబాలు వరద ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. కాగా సదరు వరద బాధితులకు రెడ్ క్రాస్ తరఫున దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యక్షులు, కోశాధికారి, మండల ప్రత్యేక అధికారి, తాసిల్దార్, ఎంపీడీఓ, డిప్యూటీ తాసిల్దార్, పి వి ప్రసాద్, డాక్టర్ నెహ్రూ నాయక్, మాధవ పెద్ది వెంకటరెడ్డి, జినుగు మరియన్న, కె రాజు, బాలరాజు, తరంగిణి, తదితరులు పాల్గొన్నారు.

రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం

తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బల్లెం ఆనందరావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..మండలంలో తుఫాన్ వల్ల నష్టపోయిన పంటలు వరి, పత్తి, మొక్కజొన్న రైతులను ప్రభుత్వం సర్వే నిర్వహించి వారికి నష్టపరిహారం అందించాలని వారిని ఆదుకోవాలని కోరారు. అలాగే తుఫాను వల్ల కూలిన ఇంటికి తక్షణమే వారికి ఇందిరమ్మ గృహాలు ఏర్పాటు చేయాలని, గ్రామాలలో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా ఏర్పాటు చేసి సీజన్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ప్రతి గ్రామానికి వైద్యాధికారిని నియమించాలని, అందుబాటులో మందులు ఉంచాలని కోరారు.

అదృశ్యమైన గర్భిణి మృతి

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని భూపతిపేట గ్రామ శివారు కొత్తపల్లెకు చెందిన గర్భిణీ బైరి మమత అదృశ్యమై చెరువులో పడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... మమత సోమవారం రాత్రి నుండి ఇంట్లో నుండి కనబడకుండా వెళ్లిపోయింది. మంగళవారం ఆమె తల్లి సుంకరి యాకమ్మ ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. గ్రామస్తులు ఉదయం వెతుకుతున్న క్రమంలో స్థానిక చెరువులో శవమై కనిపించింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. గర్భిణి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

రేగొండ గ్రామ ప్రధమ సర్పంచ్ కన్నుమూత

నవతెలంగాణ-రేగొండ

రేగొండ గ్రామ ప్రప్రథమ సర్పంచ్ ఏడెల్లి నరసింహారెడ్డి(94) బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు. మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఎడేళ్లి నర్సింహ రెడ్డి 1973 నుండి 1980సంవత్సరం వరకు రంగయ్యపల్లి, రేగొండ ఉమ్మడి గ్రామపంచాయితీ సర్పంచ్‌గా పని చేశారు. నర్సింహ రెడ్డికి బార్య కౌసమ్మ, నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పీఏసీఎస్ చైర్మన్ విజ్ఞన్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏడెల్లి శాంతిరెడ్డి, మోడెమ్ ఉమేష్ గౌడ్, పున్నమ్ రవి హాజరై నరసింహారెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అధిక వర్షం.. అప్రమత్తతే ఆయుధం !

పంటల రక్షణకు చర్యలు తీసుకోవాలి
నీటి నిల్వలు తొలగించాలి
రైతులు మేల్కోకపోతే తప్పని ముప్పు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలతో సాగులో ఉన్న పంటలు దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. వర్షం వల్ల పంటలకు నష్టం వాటిల్లకుండా ముందస్తుగా రైతులు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పత్తి చేలల్లో వర్షపు నీరు నిలవడంతో నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. దీని నివారణకు రైతులు భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో పొలం నుంచి మురుగు నీటిని తీసివేయాలి. రాబోవు రెండు రోజుల్లో తేలికపాటి నుండి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సాగులో ఉన్న ఆయా పంట పొలాల్లో మందులను పిచికారీ చేయడం తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

పత్తిలో జాగ్రత్తలు..

ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13-0-45 లేదా



10 గ్రాముల యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. పిండి నల్లి సోకేందుకు అవకాశం ఎక్కువ ఉన్నందున ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా రెండు మిల్లీ లీటర్ల ఫిప్రోనిల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.నేల ద్వారా వ్యాప్తి చెందే ఎండు తెగులు నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా ఆల్టర్నేరియా ఆకు మచ్చ తెగులు కొరకు 2. 5 గ్రా కార్బెండజిమ్ ఒమ్యాంకోజేబ్ శిలీంద్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేలబాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. వరిలో ఆకు తెగులు ప్రస్తుతం దుబ్బు చేసే దశలో ఉంది. బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు ఆశించే అవకాశం ఉంది. కావున రైతులు 0.2 గ్రాములు ప్లాంటమైసిన్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవ ధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి.కాండం కుళ్లు రావడానికి కూడా అవకాశం ఎక్కువ. 2. 5 గ్రాముల కార్బెండజిమ్ ం మ్యాంకో జేబ్ శిలీంద్రనాశక మందును లేదా ఒక మిల్లీలీటరు మైసిన్ వాలిడామైసిన్ కానీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.అగ్గి తెగులు కూడా సోకే అవకాశం ఎక్కువ. తెగులు గమనించిన పక్షంలో 0.6 గ్రాముల ట్రై సైక్లోజోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. రెండవ దఫా యూరియాని వేసుకోవడానికి అనుకూలమైన సమయం. బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించితే నత్రజని మోతాదుకు మించి ఉపయోగించకూడదు లేదా వేసుకోవడం వాయిదా వేసుకోవాలి.

మందుల పిచికారీ ఆపాలి

ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల నుంచి పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వర్షాలు కురిసి పొలాల్లో నీరు నిండితే మురుగు వెంటనే తీసివేయాలి. రాబోవు రెండు రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారీ చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.



నవతెలంగాణ-కొత్తగూడ

ఏజెన్సీ మండలం లోని బత్తుల పల్లి గ్రామంలో గత రాత్రి కురిసిన ఎడతెరిపి లేని వాన గాలి బీభత్సానికి మొక్క జొన్న చేల్లు నేల వాలాయి. జనగాం లక్ష్మయ్య అనే రైతుకు చెందిన సుమారు మూడు ఎకరాల పంట చేను ధ్వంసం అయింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు వేడుకొన్నారు.

నవతెలంగాణ

వరంగల్-ములుగు

గురువారం | సెప్టెంబర్ 05, 2024 | www.navatelangana.com

బాలలకు స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పరచడం మనందరి బాధ్యత

బాలల హక్కుల పరిరక్షణ కోసం, మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

వెంకటాపూర్ ఎంపీడీవో రాజు

నవతెలంగాణ - ములుగు

బాలలకి స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పరచడం మనందరి బాధ్యత అని వెంకటాపూర్ ఎంపీడీవో రాజు తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం, మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. గ్రామ స్థాయిలో బాలల హక్కుల కమిటీలను పర్యవేక్షించేందుకే మండల బాలల పరిరక్షణ కమిటీ.బుధవారం బాల రక్షా భవన్ ములుగు ఆధ్వర్యంలో మండల బాలల పరిరక్షణ కమిటీ వెంకటపూర్ నందు ఏర్పాటు చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్ అధ్యక్షతన మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పరచారు. ఈ సందర్భంగా మండల బాలల పరిరక్షణ కమిటీ లో కార్యదర్శి గా ఎంపీడీవో రాజు నిర్వహిస్తారు. ఎంపీడీవో రాజు మాట్లాడుతూ పిల్లల సమస్యలపైన అందరికీ అవగాహన కలిగి ఉండాలని, పిల్లల హక్కుల పరిరక్షణ కోసం మండల స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగిన విషయమని అభినందించారు. సిడిపిఓ శిరీష కమిటీ కన్వీనర్ గా నిర్వహిస్తారన్నారు. ఈకార్యక్రమంలో సోషల్ వర్కర్ జ్యోతి మండల బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు 15 మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్, ఎంపీడీవో రాజు, సిడిపిఓ శిరీష, ఉపాధ్యాయులు, సూపర్‌వైజర్ కళావతి, సిబ్బంది జ్యోతి, స్వర్ణ, చైల్డ్ హెల్ప్ లైన్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు 4 కిశోర బాల బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

సరైన పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అఫ్రిన్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ



అంగన్‌వాడీ కేంద్రాలలో లభ్యం అయ్యే పౌష్టికాహార పదార్థాలను సక్రమంగా తీసుకున్నట్లయితే గర్భిణీ స్త్రీలు ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనిస్తారని ఐసీడీఎస్ అఫ్రిన్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం తీగల వాయి-1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సమావేశానికి సూపర్‌వైజర్ పాల్గొని గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలు పిల్ల తల్లులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా అంగన్‌వాడీ టీచర్ ప్రవేశపెట్టిన పౌష్టికాహార వస్తువులను సూపర్‌వైజర్‌తోపాటు అందరూ తిలకించారు . ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ కొంతమంది ప్రసవం సమయంలో రక్తం సరిగా లేక అనేక ఇబ్బందులకు గురవుతుంటారని అలాంటి సమయాల్లో కొంతమంది శిశువులు కూడా చనిపోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో లభ్యమయ్యే అన్ని రకాల ఆకుకూరలు కూరగాయలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలో లభించే పౌష్టికాహార పదార్థాలను విధిగా తినాలన్నారు. దీని ద్వారా రక్తహీనత పూర్తిగా తగ్గిపోయి శిశువులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. చిన్నారులను విధిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. పౌష్టికాహారాన్ని వారికి అందించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలతో కిశోర బాలికలు చిన్నారులలో మంచి ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీటీచర్‌లు ఇరుస వడ్ల సరోజ, వసంత, భవాని హెల్పర్ రోజా గర్భిణీ స్త్రీలు, పిల్ల తల్లులు కిశోర బాలికలు చిన్నారులు పాల్గొన్నారు.

స్నేహ శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ - చెన్నారావుపేట



యునెసెఫ్ వారి సహకారంతో గ్రామీణ పేదరిక నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్నేహ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో అధ్యక్షురాలు హైమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో నల్ల శ్రీవాణి మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలతో సంఘాలను చేస్తూ వారికి మంచి చెడు వివరణలు తెలియజేయాలన్నారు. కిషోర బాలికల కోసం పనిచేయాల్సిందిగా ఎంపీడీవో శ్రీవాణి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల వివోఏలు అస్మాసుధ పర్వీన్, మంజుల, శ్యామ్, ప్రభాకర్, కుమారస్వామి, సిబ్బంది రజిత ఉమ లు పాల్గొన్నారు.

జీపీ కార్మికురాలు లచ్చమ్మ మృతి

నాయకులు, సిబ్బంది నివాళి..

నవతెలంగాణ - నెక్కొండ



నెక్కొండ మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో కందిక లచ్చమ్మ (62) అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య సందర్శించి నివాళులర్పించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో అటెండర్ గా ప్రజలకు సేవ చేసి పంచాయతీ ఉద్యోగి కందిక లచ్చమ్మ దాదాపు పది సంవత్సరాలు గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేసి చనిపోవడం బాధాకరమన్నారు. లచ్చమ్మ మతికి పంచాయతీ కార్యదర్శి సదానందం, పంచాయతీ సిబ్బంది సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, మెరుగు మదర్, ఈదునూరి భిక్షపతి, సింగారపు యాకయ్య, సింగారపు కర్ణాకర్, బిర్ర లక్ష్మణ్, ఈదునూరు వెంకటేష్, కనకం కృష్ణ, బూరగాని ఆదిరెడ్డి, సింగారపు స్వామి, జన్ను సూరమ్మ నాగమ్మ, ఈదునూరు స్వరూప, కందిక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర..

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



గురువారం (సెప్టెంబర్ 5) ఉపాధ్యాయుల దినోత్సవం (సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి) సందర్భంగా అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి సురేఖ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థికి దశ, దిశను చూపించే గురువు పాత్ర సమాజంలో అత్యున్నతమైనదని కొండా సురేఖ అన్నారు. చదువు మాత్రమే అన్ని రకాల అణచివేతలు, నిర్బంధాల నుంచి స్వేచ్ఛను ప్రసాదిస్తుందని మంత్రి అన్నారు. విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని, అలాంటి విద్యను అందించడంలో నిమగ్నమైన ఉపాధ్యాయులందరూ స్ఫూర్తిప్రదాతలుగా నిలుస్తారని మంత్రి పేర్కొన్నారు. ఒక సమర్థుడైన గురువు మాత్రమే తనలాంటి సమర్థులైన గురువులను తయారుచేయగలడని, దేశగమనాన్ని మార్చగల శక్తి అలాంటి గురువులకే ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యారంగంలో అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పేందుకు గాను విద్యా కమిషన్ ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ కమిషన్ పనితీరుతో రాష్ట్ర విద్యారంగం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు.

మావోయిస్టు అగ్రనేత ఏసోబు మృతి..

టేకులగూడెం విషాద ఛాయలు

కన్నీటి సంద్రంలో కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



మంగళవారం జరిగిన చత్తీస్‌ఘడ్ ఎదురు కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత, మావో యిస్టు పార్టీ తొలితరం నాయకుడు, కేంద్ర కమిటీ సభ్యుడు, కేంద్ర మిలిటరీ ఇన్‌ఛార్జ మహారాష్ట్ర-చత్తీస్‌ఘడ్ బార్డర్ ఇన్‌ఛార్జ్ మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ ఏ దాదా రణదేవ్ దాదా మృతిచెందినట్టు దంతేవాడ పోలీసుల ధ్రువీకరించారు కాగా మరణించిన అగ్రనేత స్వగ్రామం ఉమ్మడి వరంగల్ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందినట్లు దంతేవాడ ఎస్పీ ప్రకటించాడు.. దీంతో ఏసోబు స్వగ్రామం అయిన టేకులగూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతితో కుటుంబ సభ్యులు కన్నీటి మున్నీరయ్యారు.

గురువారం అంత్యక్రియలు.

ఏసోబు స్వగ్రామమైన టేకులగూడెం నందు ఏసోబు అంతక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

ములుగు డీఎస్పీ నలువాల రవీందర్

నవతెలంగాణ- ములుగు

గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలని ములుగు డీఎస్పీ నలువాల రవీందర్ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం ములుగు మండల మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ములుగు జిల్లా ప్రజలకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు మండపాల నిర్వహకులకు జిల్లా పోలీస్ శాఖ తరపున ములుగు డీఎస్పీ నలువాల రవీందర్ సూచనలను చేశారు.గణేష్ మండపాల నిర్వహకులు తమ వివరాలను తప్పనిసరిగా పోలీసు వారికి తెలుపవలెనని, గణేష్ విగ్రహాలు తీసుకొచ్చే సమయంలో ట్రాఫిక్ నియమాలను పాటించాలనీ, డిజె లకు అనుమతి లేదనీ, స్పీకర్ తో కూడిన మైక్ అనుమతి కోసం తమ పరిధి లొ గల పోలీస్ స్టేషన్ లొ దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఇతర మతస్తులను కించపరిచేలా ప్రసంగాలు చేయరాదనీ, మండపాలలో మద్యం సేవించడం పేకాట ఆడడం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గణేష్ మండపాల నిర్వహకులు తమ వివరాలను తప్పనిసరిగా పోలీసులకు తెలియపరచాలన్నారు.ఈ సమావేశం లో ములుగు సీఐ శంకర్, ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు, అన్ని మతాల మత పెద్దలు పాల్గొన్నారు.





నష్టపోయిన ముదిరాజ్ మత్స్యకారులకు నష్టపరిహారం అందజేయాలి..

మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

నవతెలంగాణ - చెన్నారావుపేట

చెరువులు తెగి నష్టపోయిన ముదిరాజ్ మత్స్యకారులకు నష్టపరిహారం అందజేయాలని మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన చెరువుల్లో చేప పిల్లలు పోసుకొన్న ముదిరాజ్ మత్స్యకారులకు చెరువులు, కుంటలు తెగిపోవడం, చెరువులు అలుగులు పోయడం వలన చేప పిల్లలు బయటకు వెళ్లి ముదిరాజ్ మత్స్యకారులకు తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. అలాంటి వాటిని రాష్ట్రవ్యాప్తంగా సర్వే చేయించి నష్టపరిహారం ఇవ్వాలని (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) మెపా తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర రాష్ట్ర వ్యాప్తంగా చెరువులు, కుంటలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టినా, అక్రమిత భూములను ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని, ఇలా ఆక్రమించడం వలనే చెరువులు, కుంటలు తగ్గిపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారం రామకృష్ణ ముదిరాజ్, నీరటి రాజు ముదిరాజ్, అమ్మగారి శ్యామ్ ముదిరాజ్, పెండ్యాల కీష్ణ, వినయ్, గణేష్, చేరాలు, పాల్గొన్నారు.